



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మొయిన్

గ్రహణంతో ఆలయాల మూత

గ్రహణశుద్ధి అనంతరం నేటి ఉదయం నుంచి దర్శనాలు



అమరావతి : మూతపడిన అమరేశ్వరస్వామి దేవస్థాన రాజగోపురం తలుపులు

బాపట్ల, అద్దంకి, కోటప్పకొండ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా జి ల్లాలోని ప్రధాన ఆలయాలతో స్థానికంగా ఉ న్న ఆలయాలను మూసేశారు. స్వామి అమ్మవార్లకు నివేదన అనంతరం ఆదివారం మ ధ్యాహ్నం అర్చకులు, ఆలయ సిబ్బంది, అధికా రుల సమక్షంలో ఆలయాల గర్భాలయాలతో పాటు ప్రధాన ద్వారాలకు తాళాలు వేశారు. గ్రహణం విడిచాక శుద్ధి, పుణ్యాహ వచనం చేసి నిత్యసేవలను ఏకాంతంగా నిర్వహి స్తా రు. ఆ తర్వాత సోమవారం ఉదయం నుంచి స్వామి, అమ్మవార్ల దర్శనాలకు భక్తులను అ నుమతిస్తామని అర్చకులు, అధికారులు ప్రకటించారు.

- ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలోని త్రికోటేశ్వరస్వామి వారికి సోమవారం ఉదయం 9 గంటల నుంచి నిత్య అభిషే కాలు, కైంకర్యాలు యథావిధిగా జరుగు తాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.
- బాపట్లలో చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీమ త్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత శ్రీ క్షీరభా వన్నారాయణస్వామి, శ్రీ సోమేశ్వరస్వా మి తదితర దేవాలయాల్లో గ్రహణ శుద్ధి అనంతరం తెరవనున్నట్లు అర్చకులు తెలిపారు.
- శింగరకొండలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో లక్ష తమలపాకుల పూజ అనంతరం అర్చకులు అన్ని ద్వారాల వద్ద దర్బలు ఉంచి మూసేశారు. సోమవారం సం ప్రోక్షణ అనంతరం అభిషేకం, పూజ లు నిర్వహిస్తామని వేదపండితులు హరి శంకరావధాని, ప్రధాన పూజారి లక్ష్మీ నారాయణ, ఈవో తిమ్మానాయుడు తెలి పారు. శింగరకొండలోని కొండపైన ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమ వారం ఉదయం 6 గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.



పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థాన ప్రధాన ద్వారానికి తాళాలు వేస్తున్న అర్చకులు



బాపట్ల : మూసివేసిన శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత క్షీరభావన్నారాయణస్వామి దేవాలయం



నరసరావుపేట : కోటప్పకొండ ఆలయం..



శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం దక్షిణ రాజగోపురం ద్వారం మూస్తున్న పూజారులు

బంగారమని టోకరా.. ఏడుగురి అరెస్టు

- బాధితుడు.. నిందితులు కర్నాటకకు చెందిన వారే
- చీరాలకు రప్పించి రూ.14 లక్షలు దోపిడీ

చీరాల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బంగా రం పేరిట టోకరా వేయగా గంటల వ్యవ ధిలో నే నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో బాధితుడు, నిందితులు కర్నాటక రా ష్ట్రానికి చెందిన వారే కావడం విశేషం. ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి నుం చి 14 లక్షలు నగదు, సెల్‌ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఆదివారం ఈపూరుపాలెం పోలీస్‌స్టేషన్‌లో మీడియా ఎదు ట హాజరుపరిచిన డీఎస్పీ ఎండీ మొయిన్ వివ రాలు వెల్లడించారు. కర్నాటక రాష్ట్రం శివమొగ్గ జిల్లా దొడ్డపేటకు చెందిన స్వర్ణకారుడు యూవీ నాగరాజుతో ముందస్తు పథకం ప్రకారం అదే రాష్ట్రం గంగావతి ప్రాంతానికి చెందిన సాతు పాటి యువరాజు పరిచయం చేసుకున్నాడు. ఈ క్రమంలో చీరాల ప్రాంతంలో తనకు తెలిసిన వా రి నుంచి తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని నాగరాజును నమ్మించాడు. యువరాజు మాట లను నిజమేనని నమ్మిన స్వర్ణకారుడు గత నెల 20న చీరాలకు వచ్చి శాంపిల్‌గా ఓ ఆభరణం చూసుకుని వెళ్లాడు. బంగారం కొనేందుకు అన్న నాగాంజితో కలిసి శనివారం చీరాలకు రాగా వారిని నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకువెళ్లాడు. అప్పటికే అక్కడ పోలీసుల వేషధారణలో ఉన్న గంగావతికి చెందిన శశికుమార్, నాగరాజు, కిశో ర్‌కుమార్, రవికుమార్, హరీష్, మురళీకృష్ణలతో కలిసి యువరాజు నాగరాజు, నాగాంజిలపై దాడి చేసి రూ.14 లక్షలు, రెండు సెల్‌ఫోన్లు లాక్కుని కారులో పరారయ్యారు. దీంతో దిక్కుతోచని స్థితి లోకి చేరిన సోదరులు సమీపంలోని ఈపూరు పాలెం పోలీసులను ఆశ్రయించారు. దీంతో డీఎస్పీ మొయిన్ ఆదేశాలతో రూరల్ సీఐ శేషగి రిరావు పర్యవేక్షణలో నిందితులను ఫోన్ నెంబర్ల ఆధారంగా ప్రకాశం జిల్లా దోర్నాలలో ఎస్ఐ చం ద్రశేఖర్ అదుపులోకి తీసుకున్నారు.

వెంకన్న వైభోగం

- రూ.107 కోట్లతో టీటీడీ ఆలయ విస్తరణ
- మూడు ప్యాకేజీలుగా పనులకు టెండర్లు
- మలిదశలో రూ.50 కోట్లతో మౌలిక సదుపాయాలు

(ఆంధ్రజ్యోతి, మంగళగిరి)

ఏపీ రాజధాని అమరావతిలో వెంకన్న వైభోగం పరిఢవిల్ల నున్నది. అమరావతిలో తిరుమ లను సాక్షాత్కరింపజేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ కాంక్ష నెరవేరనున్నది. ఈ దిశ గా వెంకటపాలెంలో ఆలయాభి వృద్ధికి టీటీడీ చర్యలు తీసుకుం టోంది. గత టీడీపీ ప్రభుత్వం 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.150 కోట్లతో దివ్యమందిర నిర్మాణా నికి 2019 ఫిబ్రవరిలో ముఖ్య మంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వం దానికి తూట్లు పొడిచి కేవలం రూ.30 కోట్లతో మమ అనిపిం చేలా ఆలయాన్ని నిర్మింపచేసిం ది. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వెం కన్న ఆలయ నిర్మాణాన్ని ప్రతి ష్టాత్మకంగా తీసుకుంది. ఏడేళ్ల క్రితం అనుకున్నదానికన్నా మి న్నగా మరింత అద్భుతంగా ఆ లయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. రూ.185 కోట్లతో ఆలయ విస్తరణ పనులను చేపడతామని గత మార్చిలో ముఖ్యమం త్రి చంద్రబాబు ప్రకటించా రు. ఆలయాభివృద్ధికి మా స్టర్‌ప్లాన్ కోసం డీపీఆర్ త యారుచేయించి ఆ ప్రకా రం విస్తరణ పనులకు శ్రీ కారం చుట్టారు. ప్రస్తుతాని కి రూ.107.54 కోట్లతో వెం కటపాలెంలో వెంకన్న ఆల య విస్తరణ పనులను చే పడుతున్నారు. ఈ పనుల కు సంబంధించి మూడు వేర్వేరు టెండర్లను టీటీడీ తాజాగా పిలిచింది. త్వర లో యాత్రికుల సౌకర్యార్థం రూ.50 కోట్లకు పైగా వ్య యంతో మౌలిక సదుపా యాలను కల్పించేందుకు కూడా టీటీడీ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇందులో అన్నదాన భవ నం, అర్చకులు, సిబ్బంది నివాసగృహాలు, భక్తుల కోసం (మిగతా 7లో)



మాస్టర్‌ప్లాన్ ప్రకారం వెంకటపాలెంలో శ్రీనివాసుని ఆలయ సుందర దృశ్యం

ప్యాకేజీలు.. పనులు

తొలి ప్యాకేజీ: రూ.36.99 కోట్లతో ఏడంతస్తుల మహా రాజగోపురం, అద్దాల మండపం, ఆర్జిత సేవా మండపం, వాహనశాల, రాధ మండపం, ఆంజనేయస్వామి మందిరం, కల్యాణ పుష్కరిణి, లోపలి, వెలుపలి ప్రాకారాలలో ఫ్లోరింగ్ పనులను చేపడతారు.

రెండో ప్యారేజ: రూ.35.20 కోట్లతో దక్షిణప్రాంత మాడవీధి, అప్రోచ్ రోడ్లు, ఉత్సవ, కల్యాణోత్సవ మండపాలు, వెలుపలి దక్షిణ ప్రాకారం, ఐదంతస్తుల గోపుర నిర్మాణాలను చేపడతారు.

మూడో ప్యాకేజీ: రూ.35.35 కోట్లతో వెలుపలి ఉత్తర ప్రాకారం, మరో ఉత్సవ మండపం, ఉత్తరం వైపు మాడవీధి, రెండు గోపుర నిర్మాణాలను(ఐదంతస్తులు) చేపడతారు.

రియల్టర్ల బరితెగింపు

ఏకంగా పంట కాల్వల ధ్వంసం

పేట్రేగుతున్న అనధికార లేఅవుట్లు

చీరాల, సెప్టెంబరు 7 (ఆంధ్ర జ్యోతి): నియోజకవర్గంలో రియల్టర్లు బరితెగిస్తున్నారు. ఏకంగా అక్క య్యపాలెం పంపింగ్ స్కీం పరిధిలోని పంట కాల్వను సైతం పగలకొ ట్టేశారు. తమ లేఅవుట్లలో దారికి అనుగుణంగా పైపులు వేసుకున్నారు. కొంతమంది రైతులు అడ్డం తిరగడంతో వెనుతిరిగారు. ఇదే పరిస్థితి ని యోజకవర్గవ్యాప్తంగా నెలకొంది. గత వైసీపీ ప్రభుత్వంలో చెలరేగిన ట్లుగానే ప్రస్తుతం కూడా అక్రమ లేఅవుట్లతో రియల్టర్లు చెలరేగిపోతు న్నారు. దీంతో వాడరేవు, రామాపురం, కొత్తపేట, అక్కయ్యపాలెం, చల్లా రెడ్డి పాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం, పాపాయిపాలెం, తోటవారిపాలెం, జాతీయ రహదారి వెంబడి ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్లు వెలిశాయి. కొంతమంది అధికారులను బుట్టలో వేసుకుని రియల్టర్లు అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పంట పొలాలు, అసైన్డ్, పట్టా భూములను కొనుగోలు చేసి అనుమతులు తీసుకోకుండా దర్జాగా వెంచర్లు వేస్తున్నారు. అంతర్గత రహదారులు అం దంగా చూపి ప్రజలకు ఎర వేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా విష సంస్కృతి నియోజక వర్గంలో తారాస్థాయికి చేరింది. ఎక్కడపడితే అక్కడ అనధి కార లేఅవుట్లు ఏర్పడుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తు న్నారు. తప్పదనకుంటే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుం టున్నారు. కొంత మంది కన్వర్షన్ చార్జీలు చెల్లిస్తున్నా పంచాయతీ అనుమతులను గాలికి వదిలేస్తున్నారు. కొన్నిచోట్ల రోడ్డు మార్జిన్లు, వాన్‌పిక్ భూముల ఆక్రమణలు కూడా జరుగుతున్నాయి. సీలింగ్ ల్యాండ్‌లు కూడా కొంతమంది బడాబాబులు చెరలోకి చేరాయి.



లే అవుట్ నిర్వాహకులు పగలకొట్టిన అక్కయ్యపాలెం పంపింగ్ స్కీం పరిధిలోని పంట కాల్వ



రామాపురం రోడ్డులోని అనధికార లే అవుట్

ప్రభుత్వ విధానాలతో వెనుకబడిన విద్యారంగం

యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విధానాలతో విద్యారంగం వెనుకబడి పోతున్నదని యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్య క్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు తెలిపారు. యూటీఎఫ్ జిల్లాశాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో జిల్లా అధ్యక్షుడు జడ వినయ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించ కుండా ఉపాధ్యాయులను దోషులుగా చిత్రీకరించే పని జరుగు తుందన్నారు. పర్యవేక్షణ వ్యవస్థలో శాశ్వత నియామకాలు లేవ న్నారు. బదిలీలు, ఉద్యోగోన్నతులు జరిగి మూడునెలలైనా పలువురు ఉపాధ్యాయులు పాతస్థానాల్లోనే కొనసాగుతున్నారన్నా రు. యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ పేరిట బోధనకు ఆటంకం కలిగిందన్నారు. బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయు లను తిప్పుతున్నారన్నారు. 12వ పీఆర్సీ కమిషన్, ఐఆర్ ప్రకటించ లేదని, 4 డీఏలు ఇవ్వలేదని తెలిపారు. సీపీఎస్ విషయంలో కేం ద్రం ఆదేశాలను సైతం అమలు చేయలేదన్నారు. యూటీఎఫ్ ఆ ధ్వర్యంలో 15 నుంచి 19వ తేదీ వరకు రణభేరి కార్యక్రమాన్ని ని ర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యద ర్శి అడుగుల శ్రీనివాసరావు, కోశాధికారి ఎం.వెంకటేశ్వరరెడ్డి, ఏఎస్ వో సంజయ్, గేరా సురేష్, సి.హెచ్.ప్రభాకర్, ఆర్.ఆంజనేయులు, పాపారావు, బిక్షాలబాబు తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ రణభేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు తదితరులు

డ్వాక్రాలకు.. డ్రోన్లు



- సాగులో సంఘాల భాగస్వామ్యం
- నమోదీదీ పథకం ద్వారా ప్రోత్సాహం
- రాయితీపై డ్రోన్లు అందించనున్న ప్రభుత్వం
- మహిళలకు ఆదాయం పెంచే దిశగా చర్యలు
- తొలి దశలో మూడు జిల్లాల్లో 200 వరకు ఆమోదం
- మండలానికి రెండు సంఘాలకు అందించేలా కార్యాచరణ

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సాగు.. సాంకేతికతను సంతరించుకుం టోంది. సంప్రదాయ వ్యవసాయ విధానాన్ని యంత్రాల వినియోగంతో ఆధునిక వ్యవసా యం అధిగమించింది. కూలీల కొరత.. కూలి బారాల్ని తగ్గిస్తూ కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ క్రమంలో వ్యవసాయంలో డ్రోన్ల వాడకాన్ని విరివిగా పెంచడానికి ఇప్పటికే ప్రభుత్వం ప క్కా ప్రణాళికతో అడుగులేస్తున్న సంగతి తెలి సిందే. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామాల్లో రైతు గ్రూపులకు రాయితీపై డ్రోన్లు పంపిణీ చే పట్టింది. వీటిని మరింతగా ముందుకు తీసుకె ళ్లేందుకు కేంద్రం సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టగా ఇందులో రాష్ట్రం కూడా ఇతోధికంగా సాయం అందించనుంది. యాంత్రీకరణను ప్రో త్సహించడంతో పాటు ఇందులో డ్వాక్రా సం ఘాలకు కూడా భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో కేంద్రం నమోదీదీ పథకానికి అంకు రార్పణ చేసింది. డ్వాక్రా సంఘాలకు కానీ వ్యక్తిగతంగా మహిళలకు రాయితీపై డ్రోన్లు అందించి వారి ఆదాయ మార్గాలను మెరుగుప రచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయిం చాయి. ఇందుకు సంబంధించి డ్వాక్రా సంఘా లను దరఖాస్తులు ఆహ్వానించే ప్రక్రియ రెండు నెలల క్రితమే డీఆర్‌డీఏ మొదలు పెట్టింది. తొలి దశలో భాగంగా మండలానికి కనీసం రెండు సంఘాలకు డ్రోన్లు అందించేలా కా ర్యా చరణ రూపొందించింది. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలో దాదాపు 400 దరఖా స్తులు రాయితీ డ్రోన్ల కోసం డ్వాక్రా సంఘాల మహి ళల నుంచి రాగా నిబంధనల ప్రకారం 200 మంది అర్హత సాధించారు. వీరందరికీ త్వరలోనే రాయితీపై డ్రోన్లు (మిగతా 7లో)

80 శాతం రాయితీ.. రూ.2 కోట్ల లబ్ధి

రాయితీపై అందించే ఒక్కో డ్రోన్ వ్యయం దాదాపు రూ.10.50 లక్షలు కాగా ఇందులో 80 శాతం రాయితీ నమోదీదీ పథకం ద్వారా డ్వాక్రా సంఘాలకు అందనుంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో 200 డ్రోన్లను తొలి దశలో అందించడానికి కసరత్తు చేస్తున్నారు. రాయితీ ద్వారా డ్వాక్రా సంఘాలకు రూ.2 కోట్ల వరకు లబ్ధి అందనుంది. రెండేళ్ల వ్యవధిలో మూడు జిల్లాల పరిధిలో కనీసం 10,000 డ్వాక్రా సంఘాలను నమోదీదీ పథకం రాయితీ ఫలాలు అందనున్నాయి. ఈ మేరకు డీఆర్‌డీఏకు ఆదేశాలు అందినట్లు సమాచారం.

బిట్స్ లా స్కూల్ అడ్మిషన్స్

ముంబాయిలోని బిట్స్ లా స్కూల్‌లో 2026 విద్యాసంవత్సరానికి సంబంధించి ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీఏ ఎల్‌ఎల్‌బీ(ఆనర్స్), బీబీఏ ఎల్‌ఎల్‌బి(ఆనర్స్)లో అడ్మిషన్స్ కోసం నోటిఫికేషన్ వెలువడింది. ఈ కోర్సులకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం ఉందని సంస్థ వెబ్‌సైట్ పేర్కొంది. టెక్నాలజీ అండ్ మీడియా లా, కార్పొరేట్ అండ్ ఫైనాన్షియల్ లా, ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ స్పోర్ట్స్ లా, ఆల్టర్నేట్ డిస్ప్యూట్ రిజల్యూషన్, అండ్ మీడియేషన్ అనే స్పెషలైజేషన్లు ఇందులో ఉన్నాయి.

బీఏ ఎల్‌ఎల్‌బీ(ఆనర్స్) 120 సీట్లు,
బీబీఏ ఎల్‌ఎల్‌బి(ఆనర్స్) 60 సీట్లు
మొత్తం 180



అర్హత: కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్ పూర్తిచేసి ఉండాలి. అలాగే క్లాట్/ఏఐఎల్‌ఈటీ/స్లాట్/ఎల్‌నాట్/బిట్స్ లాట్ లో స్కోరు సాధించి ఉండాలి. ఎక్స్‌ట్రా కరిక్యులర్ ఎచీవ్‌మెంట్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
ఎంట్రెన్స్: పరీక్ష ఆన్‌లైన్‌లో జరుగుతుంది. 70 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు 60 నిమిషాల్లో సమాధానాలను గుర్తించాలి. నెగెటివ్ మార్కింగ్ లేదు. రీజనింగ్ ఎబిలిటీ, వెర్బల్ ఎబిలిటీ, కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ తదితరాలపై ప్రశ్నలు ఉంటాయి.
ఫీజు: కాలేజీ ఫీజు రూ.7,37,100/-, హాస్టల్ ఫీజు 3,27,600/-.(కాలేజీలో స్కాలర్‌షిప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.
చివరి తేదీ: 2026 జనవరి 6
క్లాసులు ప్రారంభం: 2026 జూలై
వెబ్‌సైట్: www.bitslawschool.edu.in

గ్రామీణ బ్యాంకుల్లో పోస్టులకు
ఐబీపీఎస్ నోటిఫికేషన్

దేశ వ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో క్లర్క్, ఆఫీసర్ల నియామకాల కోసం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్(ఐబీపీఎస్) నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా మొత్తం 13,217 ఖాళీలు భర్తీ చేయనున్నారు. ఇందులో తెలంగాణలో 798 పోస్టులు(450 ఆఫీస్ అసిస్టెంట్లు, 348 ఆఫీసర్లు), ఏపీలో 152(150 ఆఫీస్ అసిస్టెంట్, 2 ఆఫీసర్) పోస్టులు ఉన్నాయి.

పేరు	పోస్టులు
ఆఫీస్ అసిస్టెంట్స్	7972
ఆఫీసర్ స్కేల్-1(అసిస్టెంట్ మేనేజర్)	3907
స్కేల్ 2, స్కేల్ 3	1338

(ఈ స్కేల్ 2, స్కేల్ 3లో అగ్రికల్చర్ ఆఫీసర్, లా ఆఫీసర్, సీఏ, ఐటీ, జనర్ బ్యాంకింగ్ ఆఫీసర్, మార్కెటింగ్ ఆఫీసర్, ట్రెజరీ మేనేజర్ తదితరాలు ఉన్నాయి).



వయస్సు: ఆఫీస్ అసిస్టెంట్‌కు 18-25 ఏళ్లు, ఆఫీసర్ స్కేల్-1కు 18-30 ఏళ్లు, ఆఫీసర్ స్కేల్-2కు 21-32 ఏళ్లు, ఆఫీసర్ స్కేల్-1కు 21-40 ఏళ్లు ఉండాలి. సరైన కటాఫ్ డేట్స్ కోసం నోటిఫికేషన్ చూడవచ్చు.
ఎంపిక విధానం: ప్రిలిమినరీ, మెయిన్స్, ఇంటర్వ్యూ(కొన్ని పోస్టులకు ఇంటర్వ్యూ లేదు) ద్వారా ఎంపిక జరుగుతుంది. మల్టీ పర్పస్ అసిస్టెంట్ ప్రిలిమినరీ పరీక్షలో రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీపై 80 మార్కులకు, 80 ప్రశ్నలు ఉంటాయి. వీటికి 45 నిమిషాల్లో సమాధానాలు గుర్తించాల్సి ఉంటుంది. ఆఫీసర్ ప్రిలిమినరీ పరీక్షలో రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 80 మార్కులకు, 80 ప్రశ్నలు ఉంటాయి. వీటికి 45 నిమిషాల్లో సమాధానాలు గుర్తించాల్సి ఉంటుంది. మెయిన్స్‌లో రీజనింగ్, కంప్యూటర్ నాలెడ్జ్, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, న్యూమరికల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ తదితరాలపై ప్రశ్నలు ఉంటాయి.
పరీక్ష: 2025 నవంబర్/డిసెంబర్‌లో ప్రిలిమ్స్, 2025 డిసెంబర్ /2006 జనవరిలో మెయిన్స్ ఉంటుంది.
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 29 **వెబ్‌సైట్:** https://ibps.in/

SCHOLARSHIP ALERT

Schaeffler India Social Innovator Fellowship Program 2025

Description: Schaeffler India invites applications from individuals aged 18 to 35 who are building innovative, sustainable solutions with the potential to create meaningful social impact across India.
Eligibility: Applicants must be Indian residents aged 18 to 35 years as of 1st July 2025. The fellowship is open to early-stage start-ups or NGOs with a working prototype ready for implementation.
Prizes & Rewards: Exclusive mentorship at IIMA Ventures, IIM Ahmedabad, paired with an inspiring fellowship grant and access to extensive networking opportunities.
Last Date to Apply: 15-09-2025
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/SIA4

Infosys Foundation STEM Stars Scholarship Program

Description: An initiative of Infosys Foundation to support female students in India who aspire to pursue undergraduate degrees in STEM (Science, Technology, Engineering, Mathematics) disciplines.
Eligibility: The applicants must be female students from India.
- They should have successfully completed their Class 12 examinations.
- Eligible students include those enrolled in the first year of undergraduate STEM courses at recognised NIRF-accredited institutions. Additionally, second-year B.Arch students and those pursuing five-year Integrated or Dual Degree programs are also welcome to apply.
- Female students intending to pursue engineering and medical courses in government colleges not listed in the NIRF rankings are also eligible to apply.
- The annual family income of the applicants must not exceed 8,00,000.

Prizes & Rewards: The selected candidates will receive a scholarship of up to 1,00,000 per annum, covering actual expenses, for the duration of the course.
Last Date to Apply: 15-09-2025
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/ISTS3

buddy4study.com

ఇండియన్ నేవీలో ఎస్ఎస్‌సీ ఆఫీసర్లు

మొత్తం ఖాళీలు 260

ఇండియన్ నేషనల్ అకాడమీ(ఐఎన్ఏ) నుంచి షార్ట్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ వెలువడింది. 2026 జూన్‌లో ప్రారంభమయ్యే ఈ కోర్సుకు అవివాహితులైన పురుష, మహిళా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
కోర్సు వివరాలు: షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్, 2025

బ్రాంచి వివరాలు:
- ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్(జీఎస్(ఎక్స్)/హైడ్రో కేడర్): **57**
- పైలెట్: **24**
- నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్: **20**
- ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్: **20**
- లాజిస్టిక్స్: **10**
- నేవల్ ఆర్నమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్: **20 పోస్టులు**
- లా: **2**
- ఎడ్యుకేషన్: **15**
- ఇంజనీరింగ్ బ్రాంచ్(జనరల్ సర్వీస్) **36**
- ఎలక్ట్రికల్ బ్రాంచ్(జనరల్ సర్వీస్) **40**
- నేవల్ కన్‌స్ట్రక్టర్: **16**

అర్హత: పోస్టును బట్టి సంబంధిత బ్రాంచీలో బీఎస్సీ, బీకాం, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, లా,పీజీ, పీజీ డిప్లొమా ఉండాలి. అభ్యర్థులకు నోటిఫికేషన్‌లో పేర్కొన్న శారీరక, వైద్య ప్రమాణాలు ఉండాలి.
వయస్సు: 2001 జూలై 2 నుంచి 2007 జనవరి 1 లోపు జన్మించి ఉండాలి.
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 8.
వెబ్‌సైట్: https://www.joinindiannavy.gov.in/

బీహెచ్‌ఈఎల్‌లో గ్రేడ్-4 ఉద్యోగాలు

మొత్తం ఖాళీలు 515

భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్(బీహెచ్ఈఎల్)లోని హైదరాబాద్, విశాఖపట్నం సహా దేశ వ్యాప్తంగా ఉన్న 11 యూనిట్లలోని 515 ఆర్టిసన్ గ్రేడ్-4 పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది. (ఫిట్టర్ 176, వెల్డర్ 97, టర్నర్ 51, మెషినిస్ట్ 104, ఎలక్ట్రీషియన్ 65, ఎలక్ట్రానిక్ మెకానిక్ 18, ఫౌండీమన్ 4)
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 12
అర్హత: పదో తరగతితోపాటు ఐటీఐ/ సమాన అర్హత ఉండాలి.
వయస్సు: 2025 జూన్ 1 నాటికి జనరల్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 27 సంవత్సరాలు, ఓబీసీ వారికి 30, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 32 మించి ఉండకూడదు. సంబంధిత ట్రేడ్ అనుభవం ఉంటే వయోపరిమితిలో ఏడు సంవత్సరాల సడలింపు ఉంటుంది.
వెబ్‌సైట్: https://careers.bhel.in

ఎల్ఐసీలో అప్రెంటిస్‌షిప్

ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్‌లో తెలంగాణ, ఏపీ సహా వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అప్రెంటిస్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు కోరుతున్నారు. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి.
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 22
వెబ్‌సైట్: www.lichousing.com/careers


నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ 2025

ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌ను ప్రారంభించింది. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదువుకునే పేద విద్యార్థులను ప్రోత్సహించడం ఈ స్కీమ్ ఉద్దేశం. ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్(ఏపీ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విభాగం దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పథకం కింద పరీక్ష నిర్వహించి, ఎంపికైన అభ్యర్థులకు స్కాలర్‌షిప్ అందిస్తారు. దేశ వ్యాప్తంగా లక్ష మందికి ఈ ప్రోత్సాహకాన్ని అందిస్తారు. అందులో ఆంధ్రప్రదేశ్‌కి 4087 స్కాలర్‌షిప్‌లను కేటాయించారు ప్రభుత్వ/ స్థానిక సంస్థలు/ మున్సిపల్/ ఎయిడెడ్ పాఠశాలలు/ మోడల్ పాఠశాలలు చదివే విద్యార్థులు అర్హత పరీక్ష రాయవచ్చు. రెసిడెన్షియల్ విద్యార్థులు అర్హులు కారు.
ఆర్థిక ప్రోత్సాహం: ఈ పథకానికి ఎంపికైన వారికి నెలకు వేయి చొప్పున ఏడాదికి మొత్తం 12,000/- రూపాయలు అందిస్తారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ పూర్తి చేసే వరకు నాలుగు సంవత్సరాలు ఈ ఉపకార వేతనం లభిస్తుంది.
అర్హత: ఏడో తరగతిలో 55 శాతం మార్కులు పొంది ఉండాలి. తుది ఎంపిక సమయానికి ఎనిమిదో తరగతిలో 55 శాతం మార్కులు సాధించి ఉండాలి. విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం 3,50,000/- రూపాయలకు మించి ఉండకూడదు.
దరఖాస్తు: రాష్ట్ర ప్రభుత్వ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డ్ వైబ్‌సైట్ ద్వారా ఆయా స్కూల్స్ ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలి. తర్వాత దరఖాస్తుల ప్రింటౌట్, ధ్రువీకరణ పత్రాలను డీఈవోలకు పంపాలి. ఓసీ/ బీసీ విద్యార్థులకు పరీక్ష ఫీజు రూ.100/-, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు రూ.50/- ఉంటుంది.
చివరి తేదీ: 2025 సెప్టెంబర్ 30 **వెబ్‌సైట్:** www.bse.ap.gov.in/



చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

ఉత్కంఠకు లోనయ్యా
- ఇమ్రాన్ హష్మీ



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా సుజిత్ దర్శకత్వంలో 'ఓజీ' అనే చిత్రం తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఈనెల 25న ప్రపంచ వ్యాప్తంగా తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. కాగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఈ చిత్రం ద్వారా తొలిసారిగా తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నారు. ఇందులో ఆయన ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఇమ్రాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సినిమా కోసం నన్ను సంప్రదించినప్పుడు ఉత్కంఠకు లోనయ్యా. ఇది నాకు తెలుగులో తొలి సినిమా. సూపర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలసి తెరను పంచుకోవడం కంటే గొప్ప విషయం ఇంకేముంటుంది. పవన్ కల్యాణ్, చిత్ర దర్శకుడు సుజిత్‌తో కలసి పనిచేయడం అద్భుతమైన అనుభవం' అని చెప్పారు.

నయన్‌తో డ్యూయెట్





చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. నయనతార కథానాయిక. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. నేటి నుంచి హైదరాబాద్‌లో చిరంజీవి, నయనతారపై ఓ పాటను చిత్రీకరించనున్నట్లు యూనిట్ తెలిపింది. ఈ గీతానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, డ్యాన్స్ మాస్టర్ విజయ్ పోలంకి నృత్య రీతులు సమకూర్చుతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఊహకందని మలుపులతో...



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమా పరమేశ్వరన్ జంటగా నటించిన చిత్రం 'కిష్కింధపురి'. కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. ఈ సందర్భంగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ 'ఇప్పటివరకూ ప్రేక్షకులు చాలా హారర్ సినిమాలు చూసి ఉంటారు. కానీ 'కిష్కింధపురి' చాలా ప్రత్యేకం. థ్రిల్లింగ్ అంశాలతో ఊహకందని మలుపులతో సాగుతుంది. విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా వచ్చాయి' అని అన్నారు. అనుపమా పరమేశ్వరన్ మాట్లాడుతూ 'నాకు చిన్నప్పటి నుంచి హారర్ చిత్రాలంటే చాలా ఇష్టం. 'కిష్కింధపురి' ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతిని ఇస్తుంది. హారర్ ఎలిమెంట్స్ అబ్బురపరుస్తాయి' అని చెప్పారు.



బిగ్‌బాస్ 9 ప్రారంభం



బుల్లితెర ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న టెలివిజన్ రియాలిటీ షో 'బిగ్‌బాస్ సీజన్ 9' ఆదివారం ప్రారంభమైంది. ఈ సీజన్ ఊహకందని మార్పులు, ఊహించని మలుపులతో ఉండబోతోందని వ్యాఖ్యాత నాగార్జున అన్నారు. ఈసారి సెలబ్రిటీలతో పాటు సామాన్యులకూ సమాన అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపిక చేసిన కంటెస్టెంట్లను ప్రేక్షకులకు పరిచయం చేశారు.

ఈ సీజన్ కంటెస్టెంట్లు

1. కన్నడ నటి తనూజ పుట్టస్వామి	సెలబ్రిటీ
2. హీరోయిన్ ఫ్లోరా షైనీ(ఆశా షైనీ)	సెలబ్రిటీ
3. కల్యాణ్ పడాల	సామాన్యుడు
4. 'జబర్దస్త్' ఇమ్మాన్యుయేల్	సెలబ్రిటీ
5. కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ	సెలబ్రిటీ
6. హరిత హరీశ్(మాస్క్ మెన్)	సామాన్యుడు
7. నటుడు భరణి	సెలబ్రిటీ
8. నటి, యాంకర్ రీతూ చౌదరి	సెలబ్రిటీ
9. డిమాన్ పవన్	సామాన్యుడు
10. నటి సంజన గల్రానీ	సెలబ్రిటీ
11. గాయకుడు రాము రాథోడ్	సెలబ్రిటీ
12. శ్రీజ దమ్ము	సామాన్యురాలు
13. హాస్య నటుడు సుమన్ శెట్టి	సెలబ్రిటీ
14. ప్రియ శెట్టి	ఆడియెన్స్ పోల్
15. మర్యాద మనీశ్	ప్రత్యేక ఎంపిక

గాయకుడిగా ప్రకాశ్ రాజ్



ఇప్పటి వరకు వెండి తెరపై తన విలక్షణ నటనతో మెప్పించిన ప్రకాశ్ రాజ్ ఇప్పుడు గాయకుడిగా కూడా అలరించబోతున్నారు. ఇందుకోసం ఆయన తన బృందంతో కలసి శ్రీలంక చేరుకున్నారు. ఇక్కడి క్యాండీ నగరంలో ఈనెల 8, 9 తేదీల్లో నిర్వహిస్తోన్న 'నియేలిని గ్లోబల్ సమ్మిట్‌'లో ప్రకాశ్ రాజ్ పాల్గొంటున్నారు. ఈ సదస్సుకు 102 దేశాలకు చెందిన పౌర సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, శాస్త్రవేత్తలు సుమారు 500 మంది హాజరవుతున్నారు. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ఆహారభద్రత, వ్యవసాయ రంగంలో సంక్షోభంపై ప్రముఖంగా చర్చించనున్నారు. ఈ సదస్సుకు సంఘీభావంగా 'సాంగ్స్ ఆఫ్ రెసిలియన్స్' పేరుతో నిర్వహించనున్న కచేరీలో ప్రకాశ్ రాజ్ తన బృందంతో కలసి స్వయంగా కవితాగానం చేయనున్నారు.

అద్భుతమైన ప్రయాణమిది


రాశీ ఖన్నా

'కెమెరాలు ఆగిపోయిన తర్వాత కూడా మరచిపోలేని కథలు ఉంటాయి. 'తెలుసు కదా' అలాంటి కథల్లో ఒకటి. అద్భుతమైన అనుభవాలన్నీ కలగలసిన ప్రయాణమిది' అని అన్నారు కథానాయిక రాశీ ఖన్నా. సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా, రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నీరజా కోన దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'తెలుసు కదా'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సినిమా దీపావళి కానుకగా అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా తన షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న రాశీ ఖన్నా ఈ చిత్రానికి సంబంధించిన అనుభవాలు పంచుకుంటూ 'ఈ ప్రయాణంలో నాతో నడిచిన చిత్రబృందానికి కృతజ్ఞతలు. మేము సృష్టించిన ఈ ప్రపంచంలోకి మీరు అడుగుపెట్టే రోజు కోసం ఎదురుచూస్తున్నాను. మీకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుందీ చిత్రం' అని అన్నారు.

మిరాయ్ ప్రేక్షకులను మెప్పిస్తుంది


ధ్రువ సర్జా

తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన సూపర్‌హీరో చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. మంచు మనోజ్ ప్రతినాయక పాత్రను పోషించారు. ఈ నెల 12న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం బెంగళూరులో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన కన్నడ హీరో ధ్రువ సర్జా మాట్లాడుతూ 'ఒక పండగ లాంటి వాతావరణంలో 'మిరాయ్' సినిమా విడుదలవుతోంది. అద్భుతమైన నటీనటులు, టెక్నీషియన్లు ఈ సినిమా కోసం పనిచేశారు. విశ్వప్రసాద్ భారీస్థాయిలో నిర్మించారు. ప్రచార చిత్రాలు అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. తేజ సజ్జా మాట్లాడుతూ 'పిల్లలు, పెద్దలు అందరూ కలసి చూసేలా 'మిరాయ్' చిత్రం ఉంటుంది. యాక్షన్‌కి థ్రిల్‌ని మేళవించి తీసిన ఓ మంచి చిత్రమిది. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి' అని చెప్పారు. విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'ధ్రువ సర్జాతో ఓ చిత్రం చేయబోతున్నాం. 'మిరాయ్' చిత్రాన్ని మంచి నిర్మాణ విలువలతో తెరకెక్కించాం' అని తెలిపారు.

పింఛను కోసం వచ్చి..ప్రాణాలు కోల్పోయింది

● వీడిన హత్య కేసు మిస్టరీ

గురజాలటౌన్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): దాచేపల్లి మండలం గారాలపాడు గ్రామంలో ఈ నెల 1న జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. హత్యకు సంబంధించిన కేసు వివరాలను ఆదివారం గురజాల డీఎస్పీ జగదీష్ విలేకరులకు వెల్లడించారు. మృతురాలు దాచర్ల పూర్ణమ్మ పింఛన్ తీసుకునేందుకు గత నెల 31న గుంటూరు నుంచి పెదగార్లపాడులోని తమ్ముడు ఇంటికి వచ్చింది. ఆమె తమ్ముడు వినుకొండ లచ్చయ్య గొర్రెలు అమ్మి రూ. 4.50 లక్షలు దాచి ఉంచాడు. అయితే వాటిలో రూ.లక్ష కనిపించలేదు. ఆ డబ్బు పూర్ణమ్మ తీసిందనే అనుమానంతో మరుసటి రోజు మధ్యాహ్నం ఆమెతో వాగ్వివాదానికి దిగాడు. ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. మంచం కోడుతో లచ్చయ్య దాడి చేయడంతో పూర్ణమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. మంచం కోడును డాబాపై విసిరి లచ్చయ్య వెళ్లిపోయాడు. స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేశారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంను రంగంలోకి దింపారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జగదీష్

నిందితుడు లచ్చయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించాడు. హత్య కేసు దర్యాప్తులో సమర్థంగా వ్యవహరించిన దాచేపల్లి సీఐ భాస్కర్, ఎస్ఐలు పాపారావు, సౌందర్య రాజన్‌ను డీఎస్పీ జగదీష్ అభినందించారు.

20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం అడుగులు

● ఎమ్మెల్సీ ఆలపాటి

గుంటూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరు ఏన్‌జీఓ హోంలో ఆదివారం ఆయన నేతృత్వంలో నైపుణ్య శిక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మాజీ ఎమ్మెల్సీలు ఏఎస్ రామకృష్ణ, పరుచూరి అశోక్ బాబు పాల్గొన్నారు. ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణపై సెప్టెంబర్ 21న మరో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలపై దృష్టి పెట్టి.. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. 30 ఏళ్లలోపు యువత ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. 228 మందికి పైగా ఈ రోజు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్ల గురించి విజయ సాధన కోచింగ్ నిర్వాహకులు కిషోర్, రాజు ఆహూతులకు వివరించారు. సదస్సుకు ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్‌బాబు అధ్యక్షత వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదు

నీటి కాలుష్యం వల్లే వరుస మరణాలు

తురక పాలెంలో.. ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం నిజ నిర్ధారణ కమిటీ పర్యటన

గుంటూరు సిటీ, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): గుంటూరు సమీపంలోని తురకపాలెంలో నీటి కాలుష్యం వల్లే వరస మరణాలు సంభవించాయని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం వెల్లడించింది. ఆదివారం తురకపాలెం గ్రామాన్ని సంఘం నిజనిర్ధారణ కమిటీ సందర్శించింది. కమిటీ సభ్యులు వరస మరణాలు సంభవించిన ఎస్సీ కాలనీ వాసులతో మాట్లాడారు. కొద్ది రోజుల నుంచి కాలనీకి తిప్పకుంట చెరువు నుంచి నీటిని సరఫరా చేస్తున్నట్లు బాధితులు వెల్లడించారు. చాలాకాలంగా పాడుబడి ఉన్న ఈ చెరువు నీళ్లు తాగటం వల్లే భయంకరమైన బ్యాక్టీరియా బారిన కాలనీ వాసులు పడినట్లుగా పౌర హక్కుల సంఘం నాయకులు గుర్తించారు. గ్రామంలో ప్రైవేట్ వ్యక్తులు బోర్లు వేసుకొని నీటిని అమ్ముకుంటున్నారని, తద్వారా భూగర్భ జలమట్టం పడిపోయి గ్రామ పంచాయతీకి చెందిన బోర్లు ఎండిపోయాయని నిజ నిర్ధారణ కమిటీ వెల్లడించింది. ఈ మరణాలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటుగా, మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25లక్షల నష్ట పరిహారం అందజేయాలని పౌర హక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. గ్రామాన్ని ఎస్సీ, ఎస్టీ కమిషన్ సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ టి.రాజారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజారావు, జిల్లా కార్యదర్శి సి.కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వీరేశ లింగం, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ గోపీనాథ్, ఎస్కే నాగూర్ వలి ఉన్నారు.


చెరువును పరిశీలిస్తున్న సంఘం నేతలు

విశ్వనాథ సాహిత్యం నేటి యువతకు ప్రేరణ కావాలి

● వీవీఐటీ వర్సిటీ వీసీ వాసిరెడ్డి విద్యాసాగర్

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): విశ్వనాథ సత్యనారాయణ సాహిత్యంలో తరచూ కనపడే సగటు జీవి వేదన వర్తమాన యువ సాహితీవేత్తలకు ఒక దిక్సూచి, ప్రేరణ కాగలదని వీవీఐటీ యూనివర్సిటీ వీసీ వాసిరెడ్డి విద్యాసాగర్ పేర్కొన్నారు. వర్సిటీ, విశ్వనాథ సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యాన.. స్థానిక లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం సమావేశ మందిరంలో ఆదివారం విశ్వనాథ పథంలో యువత దృక్పథం పత్ర సమర్పణ సదస్సు నిర్వహించారు. ప్రారంభ సదస్సుకు డాక్టర్ మద్దినేని సింహ కౌటిల్య చౌదరి అధ్యక్షత వహించి ఆధునిక తెలుగు సాహిత్యం పునరుజ్జీవానికి కవి సామ్రాట్ సత్యనారాయణ తనదైన శైలిలో బాటలు వేశారన్నారు. చారిత్రక నవలల సదస్సుకు డాక్టర్ అబ్బరాజు మైథిలి అధ్యక్షత వహించగా.. కడిమి చెట్టు నవలపై చీదెళ్ల వీహెచ్ సూర్యకిరణ్, వీరపూజ నవలపై మాడుగుల ఎన్వీ సుబ్రహ్మణ్య శర్మ, చందవోలు రాణి నవలపై పాతూరి శ్రీ ప్రవణ్ చర్చించారు. సాంఘిక నవలల సదస్సుకు వీబీ హేలి కల్యాణ్ అధ్యక్షత వహించగా.. నీలపెళ్లి పంతుల వీఎస్ఎస్ హరిప్రియ, పరీక్ష నవలపై కురుగంటి చిరంజీవి కార్తీక్, కుణాలుని శాపము నవలపై కనకాల రవికుమార్ విశ్లేషించారు. ముగింపు సభకు విశ్వనాథ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ మద్దినేని సింహ కౌటిల్య చౌదరి అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసిరెడ్డి విద్యాసాగర్ విశ్వనాథ పథంలో యువత గ్రంథావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా విశ్వనాథ సత్యనారాయణ మనుమడు విశ్వనాథ సత్యనారాయణ, విశ్వనాథ సాహిత్య అకాడమీ సభ్యులు పిన్నమనేని మృత్యుంజయరావు, రావెల సాంబశివరావు, మోదుగుల రవికృష్ణ, కోశాధికారి డాక్టర్ సెట్లం చంద్రమోహన్, పలువురు సాహితివేత్తలు, కవులు, యువ రచయితలు తదితరులు పాల్గొన్నారు.


గ్రంథావిష్కరణ చేస్తున్న వాసిరెడ్డి విద్యాసాగర్

నూతన పాలసీతో బార్లు లాభదాయకం

● ఎక్సైజ్ డీసీ కె.శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు7(ఆంధ్రజ్యోతి): నూతన బార్ పాలసీపై కొంతమంది స్వార్థంతో, కొత్తవాళ్లు ఈ వ్యాపారంలోకి రాకుండా అడ్డుకునేందుకు చెడు ప్రచారం చేస్తున్నారని.. వాటిని నమ్మవద్దని ఎక్సైజ్ శాఖ గుంటూరు డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.శ్రీనివాసులు కోరారు. ఆదివారం నగరంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గుంటూరు జిల్లాలో 53 మంది, పల్నాడు జిల్లాలో 24 మంది బార్ లైసెన్సులు తీసుకొని చక్కగా వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత బారు పాలసీలో చాలా సడలింపులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. లైసెన్సు ఫీజును ఒకేసారి కాకుండా ఆరు వాయిదాల్లో చెల్లించవచ్చన్నారు. అప్లికేషన్ ఫీజు రూ.10 లక్షల నుంచి రూ.5 లక్షలు తగ్గించినట్లు చెప్పారు. ఒక వ్యక్తి ఎన్ని అప్లికేషన్లు అయినా వేయొచ్చన్నారు. గుంటూరు, మంగళగిరి - తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ల పరిధి, వాటికి అవతల 10 కిలోమీటర్ల వరకు ఎక్కడైనా బార్లు నడుపుకోవచ్చని డీసీ స్పష్టం చేశారు. బార్ లైసెన్సు పొందిన తర్వాత 15 రోజుల్లోపు బార్ ప్రెమిసెస్ చూపించి రెస్టారెంట్ లైసెన్సు తీసుకోవచ్చన్నారు. నూతన బార్ వ్యాపార వేళలు ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు పెంచారన్నారు. ప్రస్తుతం గుంటూరులో మద్యం షాపు లైసెన్సు ఫీజు కోటీ లక్ష రూపాయలు అని, అదే బారు అయితే రూ.75 లక్షలు మాత్రమే అని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్, ఎన్‌రోల్‌మెంట్ తదితర సమాచారం కోసం ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ అధికారిని సంప్రదించవచ్చన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి అరుణ కుమారి, ఏఈఎస్ మారయ్య బాబుపాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీసీ కె.శ్రీనివాసులు పక్కన అరుణ కుమారి, మారయ్యబాబు

14 క్రస్ట్‌గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

విజయపురిసౌత్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి వరద నీరు అధికంగా నాగార్జున సాగర్‌కు చేరుతోంది. దీంతో 14 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,12,966 క్యూసెక్కుల నీటిని దిగువకు అధికారులు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం ఆదివారం నాటికి 589.70 అడుగులు ఉంది. ఇది 311.14 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 8,454, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,373, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 1,66,993 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో 1,66,993 క్యూసెక్కులుగా ఉంది.


14 క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

ఎత్తిపోతల పథకం పైపులు ధ్వంసం

చిలకలూరిపేట, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పసుమర్రు గ్రామ ఎత్తిపోతల పథకం - 1కి సంబంధించిన పైపు లైన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి ధ్వంసం చేశారు. ఐదు అడుగుల పొడవు ఉండే 16 పైపులను పొక్లెయినర్‌తో తవ్వేశారు. కొంతకాలంగా ఈ లిఫ్ట్ మూలనపడి ఉంది. ఎత్తిపోతల పథకం కమిటీ అధ్యక్షుడు జి. రవితేజ చిలకలూరిపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ సమయంలో అక్కడ ఉన్న పొక్లెయినర్, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు విచారణ చేస్తున్నారు. ఎత్తిపోతల పథకం కింద 2,700 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈకి సమాచారం అందించారు.


ధ్వంసమైన పైపులు

అన్ని హామీలు నెరవేరుస్తున్నాం

● ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

చేబ్రోలు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని వేజెండ్ల గ్రామంలో వైసీపీ ఎంపీటీసీ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కాసు అనితారెడ్డి, వేజెండ్ల సొసైటీ మాజీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి ఆయన అనుచరులు ఆదివారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేంద్రకుమార్ మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వేజండ్ల పరిధిలో ఉన్న క్వారీలను మంచి నీటి చెరువులుగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామంలో కోటి రూపాయల అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. గ్రామంలో ఎప్పటి నుంచో నెలకొన్న ఈద్గా సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా కాసు ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి ఆకర్షితులమై.. టీడీపీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో ఎటువంటి పదవులను ఆశించడం లేదన్నారు. అనితా రెడ్డి మాట్లాడుతూ వైసీపీలో ఉపాధ్యక్షురాలిగా తన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ 14వ వార్డు మెంబర్ వేజండ్ల శశికుమార్, పలువురు బూత్ కన్వీనర్లు, కార్యకర్తలకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు, పెదకాకాని మండలాల పార్టీ అధ్యక్షులు మైలా రామరాజు, మురళి, శుద్ధపల్లి ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు వీరంకి రంగారావు, మాజీ ఎంపీపీ ఖాదర్ బాషా పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే ధూళిపాళ్ల

డ్వాక్రాలకు.. డ్రోన్లు

(5వ పేజీ తరువాయి)

అందించడానికి డీఆర్‌డీఏ కసరత్తు చేస్తోంది. మొదటి దశలో భాగంగా ఇచ్చే ఈ డ్రోన్లను ఈ నెలాఖరుకు జిల్లాలకు చేరను న్నాయి. దశల వారీగా ప్రతి డ్వాక్రా సంఘానికి రాయితీపై డ్రోన్లు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. సాధారణంగా గ్రామాల్లో మహిళలు పురుషులతో సమానంగా సేద్యంలో కష్టపడుతూనే ఉంటారు. వారు ప్రస్తుతం ఉన్న రంగంలోనే ఆర్థిక సాధికారత చేకూర్చడమే లక్ష్యంగా రాయితీపై డ్రోన్లు అందించనున్నారు. డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల్లో అధిక శాతం వ్యవసాయాధారిత కుటుంబాలే కావడంతో వీరికి నమోదీదీ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి.

ఆరు నెలల శిక్షణ

రాయితీపై డ్రోన్లు అందుకోనున్న సంఘాలకు, మహిళలకు వాటి నిర్వహ ణపై ఆరు నెలల పాటు శిక్షణను ప్రభుత్వం ఇవ్వనుంది. ఎరువులు, పురు గు మందులు పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏయే మోతాదులో కలిపి డ్రోన్ ద్వారా ఎలా ఉపయోగించాలనే అంశాలపై శిక్షణ ఇవ్వను న్నారు. శిక్షణ అనంతరం వాటి వాడకానికి ప్రత్యేక అనుమతి పత్రం అంది స్తారు. వరి, మిరప, పత్తి, కూరగాయల సాగులో డ్రోన్ల ఉపయోగం ఎలా ఉండనుంది అనే అంశంతో పాటు దిగుబడుల సమయంలో సాంకేతికతను ఏ విధంగా ఉపయోగించవచ్చనే వాటిని కూడా శిక్షణలో భాగం చేయనున్నారు.

కోలాహలంగా.. అర్బన్ బ్యాంకు నామినేషన్లు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెనాలి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నామినేషన్ల కార్యక్రమం కోలాహలంగా జరిగింది. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వారి కార్యాలయాల నుంచి ర్యాలీగా టీబీ రోడ్డులోని బ్యాంకుకు చేరుకున్నారు. ఎన్నికల అధికారి కె.వెంకటేశ్వరరావు, సహాయ అధికారి రాజేంద్రప్రసాద్‌లకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. 12 డైరెక్టర్ పదవులకు గాను టీడీపీ నుంచి ఏడుగురు, జనసేన నుంచి 4, బీజేపీ నుంచి ఒక్కరు మాత్రమే నామినేషన్ వేశారు. దీంతో బ్యాంకు పాలకవర్గం ఏకగ్రీవం కానుంది. 8న స్క్రూట్నీ, 9న ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తారు. నామినేషన్ వేసిన వారిలో మంగమూరి హరిప్రసాద్, కన్నెగంటి శ్రీనివాసరావు, అక్కిశెట్టి శ్రీనివాసరావు, షేక్ జిలాని, శ్యామ్, కందేపి హరిప్రసాద్, కనగాల శ్రీనివాసరావు, కోటా పున్నారావు, శ్రీనివాసరావు, తోట చంద్రశేఖర్, గండిపాటి నాగయ్య, అన్నవరపు వేణు ఉన్నారు. 12 డైరెక్టర్ల పదవులకు 12 మంది మాత్రమే నామినేషన్ వేయడంతో 14న అధికారికంగా ప్రకటించి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక నిర్వహిస్తారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మహ్మద్ ఖుద్దూస్, జొన్నాదుల మహేష్, గుమ్మడి రమేష్, రావి చిన్ని, కావూరి చంద్రమోహన్, ఈదర పూర్ణచంద్, వీరవల్లి మురళి, జెట్టి రేణుక, జనసేన నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్, హరిదాసు గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.


నామినేషన్ దాఖలు చేస్తున్న హరిప్రసాద్

అమరావతిలో.. వెంకన్న వైభోగం

(5వ పేజీ తరువాయి)

విశ్రాంతి భవనాన్ని, ధ్యాన మందిరాన్ని నిర్మించాలని మాస్టర్‌ప్లానులో ప్రతిపాదించారు. వీటితోపాటు విద్యుత్ సబ్‌స్టేషను, సోలార్ లైటింగ్, సోలార్ పవర్‌ప్లాంటు వంటి నిర్మాణాలను కూడా చేపడతారు.

తొలి మాస్టర్‌ప్లాన్ కన్నా మిన్నగానే

తొలి మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఐదెకరాల విస్తీర్ణంలో కనీసం రెండు ప్రాకారాలతో ఆలయ నిర్మాణం చేసి 20 ఎకరాల్లో యాత్రికుల వసతి సౌకర్యాలు, ఇతరత్రా ఆధ్యాత్మిక పర్యాటక సుందర నిర్మాణాలను చేపట్టాలని ప్రతిపాదించారు. ఈ మాస్టర్‌ప్లానుకు ప్రస్తుతం మరిన్ని మెరుగులు దిద్ది దాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా రూ.185 కోట్లతో ఆలయ విస్తరణపనులను చేపడుతున్నారు. ఇందులో తొలిదశగా రూ107.54 కోట్లతో చేపడుతున్న పనులను రెండేళ్లలో పూర్తిచేయాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో ఆయా పనులను మూడు ప్యాకేజీలుగా విభజించి మూడు వేర్వేరు టెండర్లను టీటీడీ ఆహ్వానించింది.

పర్యవేక్షణా లోపం..

చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా నిర్మాణ పనులకు టీటీడీ సిద్ధంగానే ఉంది. కానీ కొంత పర్యవేక్షణా లోపం కనిపిస్తుంది. 15 మాసాలుగా ఆలయ రూపురేఖలు ఏ మాత్రం మారలేదు. మాస్టర్‌ప్లాన్ తయారీ, టెండర్ల విడుదలకే చాలా సమయం గడిచిపోయింది. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా పర్యవేక్షణా లోపం కారణంగా జాప్యం జరుగుతుందేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	248.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	258.00

దాతల సహకారాన్ని అందిపుచ్చుకోవాలి

● బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్


ఉపకార వేతనాలు పొందిన విదార్థులతో రాంప్రసాదు తదితరులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాదు సూచించారు. స్థానిక బ్రాడీపేటలోని బ్రాహ్మణ సేవా సమితి ప్రాంగణంలో ఆదివారం 2025-26 విద్యా పారితోషిక ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి సమితి అధ్యక్షుడు నందిరాజు పాండురంగారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి రాంప్రసాదు మాట్లాడుతూ.. సామాజిక దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి విద్యను ప్రోత్సహించాలన్నారు. బ్రాహ్మణ సేవా సమితి కార్యక్రమాలను అభినందించారు. పాండురంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థానం పొందిన తర్వాత సమితికి అండగా నిలబడాలని కోరారు. ఇంజనీరింగ్, మెడిసిన్ అభ్యసిస్తున్న 252 మంది విద్యార్థులకు రూ.21,50,000 ఉపకార వేతనాలను అందజేశారు. సమితి కార్యదర్శి లక్ష్మీపతి, విద్యా పారితో షకాల చైర్మన్ సంజీవరావు, సభ్యులు బాలకృష్ణ, తుళ్లూరు ప్రకాష్, మాదల వెంకటకృష్ణ, ఆదిరాజు శ్రీధర్, బొప్పూడి కృష్ణ ప్రసాదు, పాతూరు శ్రీనాథ్, రామారావు పాల్గొన్నారు.

రప్పా..రప్పా.. పోస్టులపై కేసు నమోదు

మాచవరం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అసభ్యకర పోస్టులు పెట్టిన కొందరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తిరుపతిరావు ఆదివారం తెలిపారు. పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ యువకులు పొందుగుల రహీం, అమరావతి ఇస్మాయిల్‌తో పాటు మరికొంత మంది తమ పార్టీ ప్రభుత్వం వస్తే.. రప్పా..రప్పా.. ఆడిస్తామంటూ పోస్టులు చేశారని చెప్పారు. గ్రామ టీడీపీ నాయకుడు చింతపల్లి జానీ బాషా పోలీసు స్టేషన్‌లో దీనిపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ మేరకు పది మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

బైపాస్‌కు భూములిచ్చిన రైతుల నిరసన

● రోడ్డుపై బైఠాయించి నినాదాలు

చిలకలూరిపేట, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): వాడరేవు- నకరికల్లు రహదారి నిర్మాణానికి భూములిచ్చిన బొప్పూడి, పసుమర్రు గ్రామాల రైతులు ఆదివారం ఆందోళనకు దిగారు. చిలకలూరిపేట వద్ద రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావచ్చినా తామిచ్చిన భూములకు నష్టపరిహారం లభించలేదని తెలిపారు. 21 మంది రైతులకు రూ.10 కోట్ల వరకు పరిహారం ఇవ్వాల్సి ఉందని పేర్కొన్నారు. బొప్పూడి నుంచి రైతులు బైక్ ర్యాలీగా వచ్చి- నూతన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇది తెలుసుకున్న పసుమర్రు గ్రామ రైతులు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. నవతరం పార్టీ వ్యవస్థాపకుడు రావు సుబ్రహ్మణ్యం సంఘీభావం తెలిపారు. కాగా రైతులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ప్రత్తిపాటి నేషనల్ హైవేస్ పీడీతో ఫోన్‌లో మాట్లాడి రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. నిరసనలో టీడీపీ రైతు విభాగం నాయకులు గుర్రం నాగపూర్ణ చంద్రరావు, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు. గుంటు హరిబాబు, షేక్ షమ్మీ, బత్తుల దానయ్య, బత్తుల శివ తదితరులు పాల్గొన్నారు.

పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై గొడ్డళ్లతో దాడి

మాచర్ల రూరల్, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పాతకక్షల నేపథ్యంలో కంభంపాడులో ఓ వ్యక్తిపై ప్రత్యర్థులు గొడ్డళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కంభంపాడులో వ్యవసాయం చేసే శ్రీను అనే వ్యక్తికి అదే గ్రామానికి చెందిన దుస్సా మల్లికార్జున్‌తో కొన్నేళ్లుగా పాత కక్షలు నెలకొని ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం వీరివురి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో మల్లికార్జున్, అతని కుమారుడు క్రాంతి గొడ్డళ్లతో శ్రీనుపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచారు. శ్రీనును కుటుంబసభ్యులు వెంటనే మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. శ్రీను భార్య వెంకటరమణ ఫిర్యాదు మేరకు మాచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు కంభంపాడులో పికెటింగ్ ఏర్పాటు చేశారు.


తీవ్ర గాయాలతో శ్రీను

ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.3.50 లక్షలు పంపిణీ


ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు (కొల్లూరు), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదివారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని దాసరిపాలెం గ్రామానికి చెందిన చెగోడి మల్లేశ్వరి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ వైద్యశాలలో చేరారు. ఎమ్మెల్యేను కలుసుకుని ఆర్థిక సాయం అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి రిఫరెన్స్ లెటర్ పంపారు. సీఎంఆర్ఎఫ్ కార్యాలయం నుంచి వచ్చిన చెక్కు రూ.3,50,000లను బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఆనందబాబులకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరికి ఎరువులు సరఫరా చేస్తాం : ఆర్డీవో


తూర్పు బాపట్లలో ఎరువుల స్టాక్‌ను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్ సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎరువులు అందిస్తామని ఆర్డీవో పి.గ్లోరియా తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం మరుప్రోలువారిపాలెం రైతు సేవాకేంద్రాన్ని ఆర్డీవో సందర్శించారు. అక్కడ రైతులకు అందజేస్తున్న ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఎరువులు అందించే విధంగా చర్యలు చేపడుతామని చెప్పారు. అదేవిధంగా తూర్పుబాపట్లలో ఎరువుల స్టాక్‌ను ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్ తనిఖీ చేశారు. రైతులు ఇబ్బంది పడాల్సిన పనిలేదన్నారు. అందరికి ఎరువులు అందించేలా ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ సలీమా, వ్యవసాయాధికారిణి కె.శారద, జిల్లా వ్యవసాయశాఖాధికారి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ


చందోలులో రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు తదితరులు

పిట్టలవానిపాలెం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత వ్యవసాయ తరుణంలో రైతులకు అవసరమైన యూరియా పుష్కలంగా లభిస్తుందని, సమన్వయం పాటించి రైతులు వినియోగించుకోవాలని పిట్టలవానిపాలెం మండల తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చందోలు, అలకాపురం, ఖాజీపాలెం, మంతెనవారిపాలెం, చందోలు రైతు సేవాకేంద్రాలలో ఆదివారం రైతులకు యూరియా సరఫరా చేశారు. ఈ కార్యక్రమాలను తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్ మండల వ్యవసాయశాఖ విస్తరణాధికారి సీహెచ్ సుదర్శనరావు, చందోలు పోలీసు సిబ్బంది సమక్షంలో రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ప్రతి ఒక్క రైతు యూరియాను వినియోగించుకునే విధంగా తోటి రైతులు సహకరించాలన్నారు. రైతులు అవసరం మేరకే యూరియాను వినియోగించుకోవాలని, నిల్వలు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీల అధ్యక్షులు, రైతు సేవ సహాయకులు, నీటిసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

సామర్థ్యం మేర యూరియాను వాడాలి

కర్లపాలెం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రైతులు సాగు భూమి సామర్థ్యం మేర యూరియా వాడాలని మండల వ్యవసాయాధికారి సుమంత్‌కుమార్ అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఆదివారం ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశాల మేరకు యూరియా గురించి రైతులలో ఉండే అపోహలు తీసివేయటానికి యూరియా పంపిణీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. తహసీల్దార్ షాకీర్ పాషా మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మోసపోయిన మాజీ సైనికులకు మద్దతు


వ్యాపారుల చేతుల్లో మోసపోయిన వారికి మద్దతుగా మాట్లాడుతున్న మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రెడ్ శ్యాండిల్ మొక్కల వ్యాపారస్థుల చేతులో మోసపోయిన మాజీ సైనికులకు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమసంఘం అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు బాసటగా నిలిచారు. రాయలసీమకు చెందిన వివిధ జిల్లాల మాజీ సైనికులు విజయవాడకు చెందిన రెడ్‌శ్యాండిల్ వ్యాపారస్తుల చేతులో పొలాలు కొని మోసపోగా బాధితులకు తాంద్ర సాంబశివరావు మద్దతుగా నిలిచి మోసగించిన వ్యాపారస్తులతో ఆదివారం చర్చలు జరిపారు. అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తిలేదని హెచ్చరించారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించకపోతే చట్టపరమైన చర్యలు కోసం పోలీసు ఉన్నతాధికారులను, రెవెన్యూ అధికారులను సంప్రదిస్తామన్నారు. వ్యాపారస్తులు దిగివచ్చి త్వరలో మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని హామీఇచ్చినట్టు తాంద్ర సాంబశివరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కె.ఉమామహేశ్వరరావు, బాపట్లజాయింట్ సెక్రెటరి పీటా సారధి, సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మదరావు, సైనిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే వేగేశన విరాళం

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సూర్యలంకరోడ్డులో చరిత్ర కలిగిన శ్రీసువర్చలా సమేత ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నరేంద్రవర్మ, హరికుమారి దంపతులు రూ.5 లక్షల విరాళం అందజేశారు. తొలివిడతగా మన ఊరు మనగుడి కార్యక్రమానికి వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడు స్వామి వారి దివ్యకటాక్షం, ఆశీస్సులు ప్రసరించాలని నిర్మాణ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

జిల్లాలో ఎరువుల కొరత లేదు

- రైతులు ఆందోళన చెందవద్దు
- కలెక్టర్ జె.వెంకటమురళి


టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎరువుల కొరత ఏమాత్రం లేదని రైతులు ఈ విషయంలో ఆందోళన చెందవద్దని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఈ విషయమై ఆదివారం ఆయన రెవెన్యూ, అగ్రికల్చర్, పోలీసు అధికారులతో ఎస్పీ తుషార్ డూడితో కలిసి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ఎరువుల పంపిణీ సమయంలో వ్యవసాయశాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌కు సరిపడ స్టాక్ అందుబాటులో ఉందన్నారు. జిల్లాకు ఈనెల 12వ తేదిలోపు మరో 6వేల టన్నుల యూరియా అదనంగా రానుందన్నారు. యూరియా కావాల్సిన రైతులకు ఏరియావైజ్‌గా టైమ్ స్లాట్ కేటాయించాలని సూచించారు. ఎరువుల పంపిణీ కేంద్రాలలో రైతుల కోసం షామియానాలు, మంచినీళ్ళు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల వివరాలను తప్పనిసరిగా ఐఎఫ్ఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 16 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ జరిగిందన్నారు. రైతులకు కావాల్సిన స్టాక్ అందుబాటులో ఉందన్నారు. రైతుల కోసం కలెక్టర్ కార్యాలయంలో 8247040131 ఫోన్‌నెంబర్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ఎరువులు ఎంఆర్‌పీ ధర కంటే ఎక్కువగా అమ్మితే కాల్‌సెంటర్‌కి ఫిర్యాదు చేయాలన్నారు. అవిధంగా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇంప్లిమెంట్ ఏజెన్సీలకు కనీస వేతనాలు అమలు చేయాలి

- మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి రమాదేవి

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి డిమాండ్ చేశారు. ఈవిషయమై ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ సమావేశం జరిగింది. సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తక్కువ వేతనం రూ.3 వేల మాత్రమే చెల్లిస్తుందని, నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సమావేశంలో జిల్లా నాయకులు సునీత, నాగలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, కోటేశ్వరమ్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ మజుందార్, కె.శరత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ విధానాలను తిప్పికొట్టాలి : సీపీఎం

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచదేశాలపై ట్రంప్ పెత్తనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య అన్నారు.ట్రంప్ ఆర్థిక సుంకాలను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం బాపట్లలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గంగయ్య మాట్లాడుతూ రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నామని 50 శాతం సుంకాన్ని పెంచారన్నారు. దీంతో ఆక్వా, వస్త్ర, ఫార్మా రంగాలు తీవ్ర నష్టాన్ని చవిచూసే అవకాశం ఉందన్నారు. వ్యతిరేక విధానాలకు నరేంద్రమోదీ మారుమాట్లాడే పరిస్థితిలేదన్నారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితి పరోక్షంగా మోదీ దెబ్బతీస్తున్నారని విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఐ (న్యూడెమొక్రసీ) నాయకులు మేకల ప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు, కొండయ్య, శరత్, కోటేశ్వరరావు, ఆటో యూనియన్ నాయకులు బుచ్చిరాజు, వై.ఎస్.రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనేపూడి రవికుమార్, సీపీఐ, కాంగ్రెస్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును వెంటనే ప్రారంభించాలి

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డును వెంటనే ప్రారంభించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్వీ నరసింహారావు డిమాండ్ చేశారు. బాపట్ల సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం బాపట్ల జిల్లా బిల్డింగ్ వర్కర్స్‌యూనియన్ మహాసభ జరిగింది. కార్యక్రమానికి నరసింహారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ద్వారా బిల్డింగ్ వర్కర్స్‌కు సంక్షేమ పథకాలు అమలు జరుగుతుండగా జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సంక్షేమ పథకాలను ఆపివేయటం జరిగిందన్నారు. ఈనెల 15న కార్మిక కమిషనర్ కార్యాలయం వద్ద విజయవాడలో ధర్నా జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు జె.ధర్మరాజు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్, పి.పోలిరెడ్డి, శ్రీనివాసరావు, బాబు వెంకట్రావు, ఎస్‌కె.నాగూర్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా జమేతుల్ ఉల్మా జిల్లా ఎన్నికలు

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జమేతుల్ ఉల్మా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు అడహక్ కమిటీ కన్వీనర్ ముఫ్తి అబ్దుల్ బాషీద్ తెలిపారు. స్థానిక విజయలక్ష్మీపురంలోని రోటరీ కళ్యాణ మండపంలో ఆదివారం ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా అబ్దుల్ బాషీద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల జమేతుల్లా ఉల్మా సభ్యులు 250 మంది ఎన్నికలలో పాల్గొన్నారన్నారు. అధ్యక్షుడిగా ముఫ్తీఅబ్దుల్లా బేగ్, ఉపాధ్యక్షులుగా ఆఫీస్ అనస్ సాహెబ్, మౌలానా నూరుద్దీన్‌సాహెబ్, మౌలానా ఖలీల్, నజీర్ సాహెబ్, ఇస్మాయిల్ సాహెబ్, కార్యదర్శిగా ఆఫీస్ హుస్సేన్ సాహెబ్, ఇక్బాల్ సాహెబ్, జాయింట్ సెక్రటరీగా ఖాజి ఆఫీస్ అష్రఫ్, హఫీజ్ అబ్దుల్లా, కోశాధికారిగా భుమిన్ సాహెబ్, షేక్ మీరా సాద్ సాహెబ్, సభ్యులుగా రియాజ్‌గౌసలాజం, ముఫ్తి హుస్సేన్, మౌలానా అన్వర్, మౌలానా ఖాదర్, హఫీజ్ సిద్దిక్, ముస్తఫాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి పోలీసులు సహకరించారు.

కర్లపాలెంలో వైద్యశిబిరం

కర్లపాలెం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఆకుకూరలు, కూరగాయలు తీసుకొంటూ కొద్దిపాటి వ్యాయామం చేయడం ద్వారా బీపీ, షుగర్ అదుపులో ఉంటుందని ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహనరావు అన్నారు. కర్లపాలెం శ్రీరామకృష్ణ సేవాసమితి పేరలి నరసయ్య తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ప్రముఖ వ్యాపారవేత్త మంతెన సత్యనారాయణరాజు సహకారంతో ఆదివారం బీపీ, షుగర్ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రామ్మోహనరావు పాల్గొని 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను అందజేశారు. ఈ శిబిరానికి వచ్చిన వారందరికి అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, కోశాధికారి పెనుమెత్స బాపిరాజు, అరె వెంకటేశ్వర్లు, సనకా శ్రీనివాసరావు, బుర్ల బుల్లియ్య, తవ్వా స్వామి, పార్వతి, లలితమ్మ, తూనుగుంట్ల సుబ్బారావు, లలితబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతపోరుకు తరలిరండి : కోన

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 9న రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో నిరసన కార్యక్రమాలతోపాటు అధికారులకు వినతిపత్రాలు ఇవ్వటం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌లను ఆదివారం పార్టీశ్రేణులతో కలిసి ఆయన అవిష్కరించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువుల కొరతతో అల్లాడిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, ఎం.ఏడుకొండలురెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, జాలి రామిరెడ్డి, వడ్డిముక్కల డేవిడ్, ఇనగలూరి మాల్యాద్రి, మండే విజయ్ కుమార్, జోగి రాజా, అడే చందు తదితరులు పాల్గొన్నారు.

అప్పికట్లలో ఘనంగా గణేష్ నిమజ్జనం

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అప్పికట్ల గ్రామంలో గణేష్‌యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డూకు వేలంపాట నిర్వహించగా మల్లంపాటి రియాన్నిని రూ.లక్షా 5 వేలకు పాడుకున్నారు. అనంతరం ప్రత్యేక వాహనంపై స్వామివారిని అలంకరించి ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇనగంటి గాంధీ, టీడీపీ నాయకులు చింతగుంపల అమర్‌నాథ్, గణేష్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

నగరం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : అనంతపురం జిల్లా రామాపురం గ్రామంలో ఈనెల 12వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి 10వ జూనియర్ బాలికల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు గుంటూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరిగే ఈ పోటీలకు కొంతమంది ఆటగాళ్ళను ఎంపిక చేసి, నగరంలోని బాలయేసు ఇంగ్లీషుమీడియం స్కూల్లో వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని తర్ఫీదు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణకోసం పాఠశాలను అందుబాటులో ఉంచిన హెడ్‌మిస్ సజీవ, పాఠశాల కరస్పాండెంట్ సునలకును ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు గోపయ్య పాల్గొన్నారు.


ఎంపిక చేసిన క్రీడాకారులతో గుంటూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వై.శ్రీనివాసరావు,క్రీడాకారులు

గ్రహణం కారణంగా ఆలయాలు మూత


గ్రహణం కారణంగా మూసివేసిన వేమూరులోని శివాలయం

వేమూరు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చంద్ర గ్రహణం కారణంగా ఆగమ శాస్త్రాన్ని అనుసరిస్తూ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మండల పరిధి గ్రామాల్లోని హిందూ ఆలయాలు, మందిరాలను మూసివేశారు. సూతకాల గ్రహణంగా నామదేయం చేయబడిన ఈ గ్రహణం సమయంలో ఆధ్యాత్మిక చింతనాతత్పరులైన వారు, అర్చకులు, వేద పండితులు భగవత్ స్తోత్రాలు పఠించడంతో పాటు వేద పారాయణ జరిపారు. సోమవారం ఉదయం శాస్త్ర ప్రకారంగా ఆలయాలను తెరిచి ఆలయ శుద్ధి అనంతరం మూలవిరాట్‌కు అభిషేకాలు జరిపి అలంకరణ అనంతరం అర్చనలు చేసిన తదుపరి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయాల అర్చకులు తెలిపారు.

● భట్టిప్రోలు, కొల్లూరు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సంపూర్ణ చంద్ర గ్రహణంతో దేవాలయాలు మూసివేశారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని దేవాలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం ఆలయాలను మూసి వేశారు. సోమవారం తెల్లవారుజామున ఆలయాలను శుద్ధి చేసి సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తెలిపారు.

500 మందికి వైద్య పరీక్షలు

భట్టిప్రోలు (కొల్లూరు) సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఐలవరంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సౌజన్యంతో స్థానిక భద్రావతి సమేత భావనారుషి కల్యాణ మండపంలో పిన్నమనేని వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాల సహకారంతో దృష్టి లోపం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లు అందించారు. శిబిరంలో వైద్యులు శ్రీనివాస్, సమీరా పరాహా, వంశీ పావని, కొమ్మారెడ్డి రాజారామమోహనరావు, క్రాఫ్ట్ కౌన్సిల్ సెక్రటరీ ఎస్.రంజని, వైస్ చైర్‌పర్సన్ సుజాత, కో ఆర్డినేటర్ లీల, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రముఖ మెజిషియన్ ఆర్‌సీ శేఖర్‌కు బీవీ పట్టాభిరామ్ పురస్కారం


ఆర్‌సీ శేఖర్

అమృతలూరు, సెప్టెంబరు, 7 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ బీవీ పట్టాభిరామ్ స్మారక జాతీయ పురస్కారానికి ప్రముఖ మెజీషియన్, హిప్నాటిస్ట్, రంగ స్థల నటుడు ఆర్‌సీ శేఖర్ ఎంపికయ్యారు. మండలంలోని పెదపూడి గ్రామానికి చెందిన శేఖర్ వృత్తి రీత్యా ఆర్టీసీ కండక్టర్‌గా పని చేసి పదవీ విరమణ పొందారు. కండక్టర్‌గా పని చేస్తూనే మెజీషియన్‌గా గత 40 సంవత్సరాలుగా మూఢనమ్మకాల నిర్మూలనపై సుమారు 1200 పైగా ప్రదర్శనలు ఇచ్చారు. ఈయన సేవలను గుర్తించిన తెలంగాణ సైకాలాజికల్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో డాక్టర్ బివి పట్టాభిరామ్ స్మారక పురస్కారం అందించేందుకు ఆహ్వానించారు. ఈనెల 10న హైదరాబాద్ నాంపల్లిలోని ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో జరగనున్న వేడుకల్లో ఈ పురస్కారం అందుకోనున్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డును అందుకున్న మురళీమోహన్

భట్టిప్రోలు (కొల్లూరు) సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డును గుర్రం మురళీమోహన్ ఆదివారం అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన మనం ఫౌండేషన్ ఈ అవార్డును వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మురళీమోహన్‌ను ఎంపిక చేసింది. ఫౌండేషన్ చైర్మన్ కె.కళ్యాణ చక్రవర్తి హైదరాబాద్‌లోని కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ఏఎస్‌పీ యలమంచిలి వెంకటరమణ, సినీనటుడు శ్రీనివాస్ చేతుల మీదుగా ఉపాధ్యాయునికి ప్రదానం చేశారు. భిక్షపతి, నరసింహారావు, వెంకటరామయ్య పాల్గొని అభినందించారు.

ఆర్‌ఎస్‌ఎస్ జెండా ఆవిష్కరణ

కర్లపాలెం, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్‌ఎస్‌ఎస్ సంఘం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ జెండాను ఆదివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆటలు, పాటలు, కర్రసాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ బాపట్ల ఖండ బొమ్మిశెట్టి బాలాజీ, బీజేపీ నాయకులు కరిముల్లా, ఎం.వెంకటేశ్వర్లు, తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, పెనుమెత్స బాపిరాజు, లలితబాబు, ఊటుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం సహాయ కార్యదర్శిగా మామిడి

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన సహాయ కార్యదర్శిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి రమేష్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు డాక్టర్ కొత్తమాసు సత్యనారాయణ ప్రకటించారు. ఆదివారం జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో సభ్యులంతా కలిసి రమేష్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.


అమరజీవి పొట్టి శ్రీరాములు పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఆర్యవైశ్య సంఘనాయకులు

స్మృతి వనానికి భూమి కేటాయింపు హర్షణీయం

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహం, స్మృతి వనం, మ్యూజియంనకు 6.8 ఎకరాల భూమిని కేటాయించటం హర్షణీయమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయాన్ని హర్షిస్తూ బాపట్ల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం చంద్రబాబు పటానికి క్షీరాభిషేకం చేసి అమరజీవి పటానికి పుష్పాంజలి ఘటించారు. స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టిశ్రీరాములు సేవలు భవిష్యత్తు తరాలకు తెలిసే విధంగా స్మృతివనం ఏర్పాటు చేయటం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, నాటక అకాడమి కార్పొరేషన్ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండమూది బంగారుబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బూర్లె రామసుబ్బారావు, ఆర్యవైశ్యసంఘం నాయకులు డాక్టర్ కొత్తమాసు సత్యనారాయణ, రామకృష్ణ, బూర్లె అనీల్‌కుమార్, జిట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్యం అందించటమే లక్ష్యం

- మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న అనగాని శివప్రసాద్

రేపల్లె, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి) : తీరప్రాంతంలో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఏఎస్‌పీ చారిటబుల్ ట్రస్టు ముందుండటం అభినందనీయమని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏఎస్‌పీ చారిటబుల్ ట్రస్టు, అనుమైబీబీ హాస్పటల్స్, విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించేందుకు ఈమెగా వైద్యశిబిరాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. మహిళలకు పీసీఓడీ సమస్యలు, గర్భిణులకు, చిన్న పిల్లలకు గుండె, కిడ్నీ, ఎముకలు, కీళ్ళు, షుగర్‌కు సంబంధించిన రోగులకు డాక్టర్లు వరలక్ష్మి, శ్వేత, మౌనిక, దీప్తి 200 మందికి ఈసీజీ, టూడీ, ఏకో తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఎలాంటి మందులు వాడాలి అనే దానిపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్రాస్‌సాంబశివరావు, మేకా రామకృష్ణ, కొలసాని రాము, నల్లపాటి యల్లయ్య, దేవగిరి రవి, కరిముల్లా, డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన కలెక్టర్
- రెవెన్యూ, వ్యవసాయాధికారులపై ఆగ్రహం


సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

కొల్లూరు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రైతులకు యూరియా అందడం లేదని వచ్చిన కథనంపై కలెక్టర్ జె.వెంకటమురళి స్పందించారు. యూరియా కోసం రైతులు సొసైటీ వద్ద ఎగబడుతుండటంపై రెవెన్యూ, వ్యవసాయాధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ మండల స్థాయిలోని రెవెన్యూ, వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు యూరియా వినియోగంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన సూచనల మేరకు తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ సుబ్బారావు, వ్యవసాయాధికారి నరేంద్రబాబు, కొల్లూరు మండలంలోని దోనేపూడి రైతు సేవా కేంద్రంలో యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ, రైతుల అవసరాల మేరకు ఎరువులు అందుబాటులో ఉంచామని ఏ రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పీఏసీఎస్, జీడీసీఎంఎస్, రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియాను సోమవారం నుంచి రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీసు వారి సమక్షంలో పంపిణీ చేయనున్నట్లు రైతులకు తెలియజేశారు. ఎవరైనా యూరియా అక్రమంగా నిల్వ ఉంచితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సదస్సుల్లో ట్రైనింగ్ ఎస్ఐ శ్రీనివాసరావు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా కొరతలేకుండా చూస్తాం : ఏవో


రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

రేపల్లె, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : రైతులందరికి సమృద్ధిగా యూరియాను అందిస్తున్నామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ ఏవో మహేష్ బాబు అన్నారు. మండలంలోని విశేశ్వరం గ్రామంలో రైతులకు యూరియాను ఆదివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మోతాదుకు మించి రైతులు ఎరువులను వాడరాదని, అవసరమైనంత వరకే ఎరువులను తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని రైతుసేవా కేంద్రాలకు, పీఏసీఎస్‌లకు, జీడీసీఎంఎస్‌లకు కూడా ఎరువులు వస్తున్నాయని, రైతులు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్డి లక్ష్మీజీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అడవులదీవిలో....

రైతులకు కావాల్సినంత యూరియాను ప్రభుత్వం అందిస్తుందని, గొడవలు పడకుండా సక్రమంగా కావాల్సినంత ఎరువులు తీసుకోవాలని అడవులదీవి ఎస్ఐ బత్తులబాబూరావు అన్నారు. ఆదివారం నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామంలో రైతులకు యూరియా లోడు రావటంతో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు నిర్వహించి రైతులుకు యూరియా అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నేడు యూరియా పంపిణీ

అమృతలూరు, సెప్టెంబరు, 7 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ప్రాథమిక సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా సోమవారం 99 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని మండల వ్యవసాయశాఖ అధికారి హేమంత్ భరత్‌కుమార్ తెలిపారు. అమృతలూరు, పెదపూడి, కూచిపూడి, ఇంటూరు ప్రాథమిక సహకార సంఘాల పరిధిలో ఒక్కొక్క సంఘంలో 19.8 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, మూల్పూరు, తురుమెళ్ళ, వామనగుంటపాలెం, కేటీ పల్రు గ్రామాల పరిధిలో రైతులకు స్లాట్, టోకెన్ సిస్టం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు అవసరం మేరకు మాత్రమే యూరియా తీసుకోవాలని సూచించారు.

అవీ..ఇవీ..

అగ్నిమాపక శాఖ కానిస్టేబుల్ ఓవర్‌యాక్షన్

అద్దంకి, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): అద్దంకి వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ఆవరణలో నిర్వహించే అన్నగారి సంతలో అగ్నిమాపక శాఖ కానిస్టేబుల్ ఓవర్‌యాక్షన్ విమర్శలకు తావిచ్చింది. స్థానికుల కధనం మేరకు ఆదివారం అన్నగారి సంత నిర్వహిస్తున్న ఈ క్రమంలో కొనుగోలుదారులు మోటార్‌సైకిళ్లను మార్కెట్‌యార్డు కార్యాలయం ముందు పార్కింగ్ చేస్తుంటారు. అదే భవనంలో అగ్నిమాపక కార్యాలయం కూడా నిర్వహిస్తుంటారు. అయితే వారు పార్కింగ్ చేయకుండా అడ్డుగా తాడు కట్టారు. అప్పటికే పలువురు మోటార్‌సైకిల్స్ పార్కింగ్ చేసి ఉంచటంతో 4వ వార్డు కౌన్సిలర్ భర్త మాగులూరి గోపి కూడా మోటార్‌సైకిల్ పార్కింగ్ చేసే ప్రయత్నం చేశారు. దీంతో మోటార్‌సైకిల్ పార్కింగ్ చేయరాదని అగ్నిమాపక శాఖ కానిస్టేబుల్ అడ్డుకున్నారు. అప్పటికే మోటార్‌సైకిళ్లు పార్కింగ్ చేసి ఉన్నాయి కదా అని గోపి అన్నారు. దీంతో ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు వచ్చి వారించినా అగ్నిమాపక శాఖ కానిస్టేబుల్ వెనక్కు తగ్గకుండానే గోపీని దుర్భాషలాడడం మరింత విమర్శలకు తావిచ్చింది. ఈ విషయమై అగ్నిమాపక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు గోపి తెలిపారు.

పురుగుమందు తాగిన వ్యక్తి మృతి

బోయినవారిపాలెం(చీరాల), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మనస్థాపంతో పురుగుల మందు తాగిన వ్యక్తి విజయవాడలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మల్లవరపు విజయ సారధి(45) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో గత నెల 24న శివారు ప్రాంతంలో పురుగుల మందు తాగాడు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు విజయవాడలో చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

రామన్నపేట(చీరాల), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం మండలం రామన్నపేటలో పేకాట స్థావరంపై వేటపాలెం ఎస్సై జనార్ధన్ దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి నుండి రూ. 2580 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

వేటపాలెం(చీరాల), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం కొత్త కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈమేరకు పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడు రంగుల గడుల చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదెలు మృతి

● కారంచేడు ప్రధాన రహదారిలో ఘటన

కారంచేడు (పర్చూరు), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : కారంచేడు - చీరాల రోడ్డులోని స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని రెండు గేదెలు మృతి చెందాయి. అయితే ఆ గేదెలు ఎవరివనేది తెలియరాలేదు. ప్రమాదానికి కారణమైన వాహనం విషయాలు తెలియాల్సి ఉంది. అతివేగమే పశువుల మృతికి కారణమని స్థానికులు అంటున్నారు.

డ్వాక్రాలకు.. డ్రోన్లు

(5వ పేజీ తరువాయి)

అందించడానికి డీఆర్‌డీఏ కసరత్తు చేస్తోంది. మొదటి దశలో భాగంగా ఇచ్చే ఈ డ్రోన్లను ఈ నెలాఖరుకు జిల్లాలకు చేరనున్నాయి. దశల వారీగా ప్రతి డ్వాక్రా సంఘానికి రాయితీపై డ్రోన్లు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. సాధారణంగా గ్రామాల్లో మహిళలు పురుషులతో సమానంగా సేద్యంలో కష్టపడుతూనే ఉంటారు. వారు ప్రస్తుతం ఉన్న రంగంలోనే ఆర్థిక సాధికారత చేకూర్చడమే లక్ష్యంగా రాయితీపై డ్రోన్లు అందించనున్నారు. డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల్లో అధిక శాతం వ్యవసాయాధారిత కుటుంబాలే కావడంతో వీరికి నమోదీదీ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి.

ఆరు నెలల శిక్షణ

రాయితీపై డ్రోన్లు అందుకోనున్న సంఘాలకు, మహిళలకు వాటి నిర్వహణపై ఆరునెలల పాటు శిక్షణను ప్రభుత్వం ఇవ్వనుంది. ఎరువులు, పురుగు మందులు పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏయే మోతాదులో కలిపి డ్రోన్ ద్వారా ఎలా ఉపయోగించాలనే అంశాలపై శిక్షణ ఇవ్వను న్నారు. శిక్షణ అనంతరం వాటి వాడకానికి ప్రత్యేక అనుమతి పత్రం అంది స్తారు. వరి, మిరప, పత్తి, కూరగాయల సాగులో డ్రోన్ల ఉపయోగం ఎలా ఉండనుంది అనే అంశంతో పాటు దిగుబడుల సమయంలో సాంకేతికతను ఏ విధంగా ఉపయోగించ వచ్చనే వాటిని కూడా శిక్షణలో భాగం చేయనున్నారు.

అమరావతిలో.. వెంకన్న వైభోగం

(5వ పేజీ తరువాయి)

విశ్రాంతి భవనాన్ని, ధ్యాన మందిరాన్ని నిర్మించాలని మాస్టర్‌ప్లానులో ప్రతిపాదించారు. వీటితోపాటు విద్యుత్ సబ్‌స్టేషను, సోలార్ లైటింగ్, సోలార్ పవర్‌ప్లాంటు వంటి నిర్మాణాలను కూడా చేపడతారు.

తొలి మాస్టర్‌ప్లాన్ కన్నా మిన్నగానే...

తొలి మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఐదెకరాల విస్తీర్ణంలో కనీసం రెండు ప్రాకారాలతో ఆలయ నిర్మాణం చేసి 20 ఎకరాల్లో యాత్రికుల వసతి సౌకర్యాలు, ఇతరత్రా ఆధ్యాత్మిక పర్యాటక సుందర నిర్మాణాలను చేపట్టాలని ప్రతిపాదించారు. ఈ మాస్టర్‌ప్లానుకు ప్రస్తుతం మరిన్ని మెరుగులు దిద్ది దాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా రూ.185 కోట్లతో ఆలయ విస్తరణపనులను చేపడుతున్నారు. ఇందులో తొలిదశగా రూ107.54 కోట్లతో చేపడుతున్న పనులను రెండేళ్లలో పూర్తిచేయాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో ఆయా పనులను మూడు ప్యాకేజీలుగా విభజించి మూడు వేర్వేరు టెండర్లను టీటీడీ ఆహ్వానించింది.

పర్యవేక్షణా లోపం..

చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా నిర్మాణ పనులకు టీటీడీ సిద్ధంగానే ఉంది. కానీ కొంత పర్యవేక్షణా లోపం కనిపిస్తుంది. 15 మాసాలుగా ఆలయ రూపురేఖలు ఏమాత్రం మారలేదు. మాస్టర్‌ప్లాన్ తయారీ, టెండర్ల విడుదలకే చాలా సమయం గడిచిపోయింది. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా పర్యవేక్షణా లోపం కారణంగా జాప్యం జరుగుతుందేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రేపు జాబ్ మేళా

● ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు

అద్దంకిటౌన్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అద్దంకి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.ప్రణయ్, కళాశాల ప్రిన్సిపాల్ లాజారస్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో రిలయన్స్ జియో(వర్క్ ఫ్రమ్ హోమ్) టాటా క్యాపిటల్, హెటిరోలాబ్స్, మాస్టర్ మైండ్స్ స్కిల్ క్రాఫ్ట్, వరుణ్ మోటార్స్, ముత్తూట్ ఫినన్స్ కంపెనీలు హాజరవుతాయన్నారు. 500కు పైగా ఖాళీలు ఉన్నాయన్నారు. ఎస్‌ఎస్‌సి, ఇంటర్, ఐటీఐ డిగ్రీ, డిప్లొమా, విభాగాల వరకు చదువుకున్న 18 నుండి 30 సంవత్సరాల నిరుద్యోగ యువత వారి బయోడేటా, రెజ్యూమ్ ఒరిజినల్ పత్రాలు, ఆధార్ నకలు, పాస్‌పోర్టు ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. జాబ్ మేళాకు వచ్చేవారు ఆధార్‌కు లింకైన ఫోన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పూర్తి వివరాలకు గోపినాధ్, 9440635677, రమేష్ 9949914337 ను, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 9988853335 నంబరును సంప్రదించవచ్చన్నారు.

శింగరకొండలో వైభవంగా గిరి ప్రదక్షిణ

ప్రతిపౌర్ణమికి నిర్వహించేలా ఏర్పాట్లు

అద్దంకి, సెప్టెంబరు7 (ఆంధ్రజ్యోతి): శింగరకొండలో ఆదివారం లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ నిర్వహించారు. శింగరకొండలోని మెట్ల మార్గం వద్ద ఈవో మద్దినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గిరి ప్రదక్షణ ప్రారంభించారు. గిరి ప్రదక్షిణ శింగరకొండలోని మెట్ల మార్గం వద్ద ప్రారంభమై 99 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం, గోపాలపురం, భవనాసి చెరువు మీదుగా సుమారు 3 కి.మీ దూరం సాగింది. అనంతరం మెట్ల మార్గంలో 300 మెట్లు ఎక్కి లక్ష్మీనరశింహస్వామి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో శ్రీనివాసరావు, ఆలయసిబ్బంది, రమాసుందరి ఆధ్వర్యంలో పలువురు మహిళాభక్తులు పెద్ద సంఖ్యలో గిరి ప్రదక్షణ లో పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షణ నిర్వహించనున్నట్లు ఈఓ శ్రీనివాస రావు తెలిపారు.



గిరి ప్రదక్షిణ చేస్తున్న లక్ష్మీనరశింహస్వామి దేవస్థానం ఈవో శ్రీనివాసరావు, భక్తులు



ప్రసన్నాంజనేయస్వామి

అద్దంకి : శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం లక్ష తమలపాకుల పూజ వైభవంగా నిర్వహించారు. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. వేదపండితులు, అర్చకులు, ఉభయదాతలు వేదస్వస్తి, మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రదక్షణ చేశారు. ఐదు ఆవృత్తాలుగా వేదపండితులు, అర్చకులు లక్ష తమలపాకులతో స్వామి వారికి పూజ నిర్వహించారు. స్వామి వారికి మహానివేదన, పంచహారతులు నిర్వహించారు. ఉభయదాతలుగా గుంటూరుకు చెందిన న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు, యశోద దంపతులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడికి ఎమ్మెల్యే కొండయ్య విశేష పూజలు

చీరాల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : భక్తి శ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో నవ రాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కొండయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కొత్తపేటలోని శ్రీనివాసపురం శ్రీగణపతి నవ రాత్రోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయకుని వద్ద ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కొండయ్య దంపతులు హాజరయ్యారు. అనంతరం అన్న సమారాధనలో పాల్గొన్నారు. అలాగే పందిళ్లపల్లిలో జనసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. శనివారం రాత్రి పట్టణ పరిధిలోని కొట్ల బజార్‌లో 16వ వార్షికోత్సవ వినాయక ఉత్సవాల్లో హాజరయ్యారు. ఎమ్మెల్యే వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విఘ్నేశ్వరుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య



టీనగర్‌లో ఉత్సవాల్లో చిన్నారులు

పర్చూరు : వినాయక చవితి పర్వదినం సందర్భంగా భక్తులు ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాల నిమజ్జన వేడుకలు ఆదివారంతో ముగిశాయి. వేడుకల ముగింపు సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న గణనాధులను ప్రత్యేక వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం నిమజ్జనానికి చీరాల వాడరేవు తరలించారు. కార్యక్రమంలో భాగంగా పర్చూరులోని టీ నగర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, బాణసంచాతో పర్చూరు బొమ్మల కూడలిలో సందడి చేశారు. మహిళలు, యువకులు, చిన్నారులు, వృద్ధుల సైతం పాల్గొని స్వామివారి నిమజ్జన వేడుకలను తిలకించారు.

ఎరువుల కొరతపై రైతులు ఆందోళన చెందవద్దు

ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు

గవినివారిపాలెం(చీరాల), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : డివిజన్ పరిధిలో ఎరువుల కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్‌డీవో చంద్రశేఖర్‌నాయుడు సూచించారు. ఆదివారం మండల పరిధిలోని గవినివారిపాలెంలోని రైతుసేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా యురియా నిల్వలు పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు అందుబాటులో ఎరువులు ఉండేలా చూడాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపీకృష్ణ పాల్గొన్నారు. అంతకుముందు డిఎస్పీ ఎండీ మొయిన్ ఒక సమావేశంలో ఎరువులపై మాట్లాడారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ శాఖ సమిష్టిగా కమిటీలు ఏర్పడి ఎరువుల సరఫరా పటిష్ట చర్యలు చేపట్టినట్లు వివరిం చారు.



ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న ఆర్‌డీవో చంద్రశేఖర్‌నాయుడు

పంగులూరు : మండలంలో ప్రస్తుత పంట సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెంద వద్దని తహసీల్దార్ సింగారావు, ఎ.ఓ.సుబ్బారెడ్డి లు తెలిపారు. మండలంలో సాధారణ వరి సాగు 122 హెక్టార్లుగా ఉందని, ఇప్పటివరకు 40 హెక్టార్లలో వరిపంట సాగుచేశారన్నారు. మండలంలో 94,455 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. పంగులూరు(1),చందలూరు రైతుసేవా కేంద్రాలతోపాటు అలవలపాడు పృధ్వీ ఎఫ్‌ఈవో శ్రీవెంకటరమణట్రేడర్స్, సాయిశ్రీనివాసట్రేడర్స్ పంగులూరు మనగ్రోమోర్ సెంటర్‌లో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు అవసరాన్ని మించి యూరియాను తీసుకోవద్దన్నారు.

ప్రజలకు స్వచ్ఛజలం అందించడం అభినందనీయం

చినగంజాం, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి) : ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం అభినందనీయమని, టీడీపీ ఎస్సై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందరరావు అన్నారు. మండలంలోని సంతరావూరు గ్రామంలో అంబేద్కర్‌నగర్ ఎంప్లాయిస్, సంఘ పెద్దలు, నాందివాటర్, గ్రామ పంచాయతీ సహకారంతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జలధార వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి గ్రామపెద్దలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. రూ.25 లక్షలతో నిర్మించిన సామాజిక సురక్షిత మంచి నీటి కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర రావు అన్నారు. కార్యక్రమం లో ఎస్.వీ. యూనివర్శిటీ ప్రొఫెసర్ పి.వెంకటరావు, గ్రామ కార్యదర్శి కృపారావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు, పర్చూరు నియో జకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, ఏ.దేవరపల్లి రాజేష్, ఎన్.దేవ రాజు, ఎన్.అశోక్‌కుమార్, అంబేద్కర్ యూత్ సభ్యులు నూనె మనీష, మెంటా డేనియల్, దేవతోటి ధానం, కవల కోటి తదితరులు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సుందరరావు

సీఎస్ఆర్ నిధులతో సామాజిక భవనాలు

కొనసాగుతున్న నిర్మాణ పనులు

పంగులూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలో రూ.1.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న సామాజిక భవనాల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని ఆరు గ్రామాలలో భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. మండలంలోని తూర్పుకొప్పెరపాడు బీసీ కాలనీలో రూ.20లక్షలతో చేపట్టిన భవన నిర్మాణం పూర్తయ్యింది. కొండమూరు ఎస్సీకాలనీలో రూ.40లక్షలు, తూర్పుతక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీలో రూ.20లక్షలు, కొండమంజులూరు గ్రామంలో రూ.20లక్షలు, బూదవాడ బీసీ కాలనీలో రూ.30 లక్షలు, పంగులూరు యాదవకాలనీలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న భవనాలు వివిధ దశల్లో ఉన్నాయని పీఆర్‌ఏఈ హనుమంత రావు తెలిపారు.



కొండమూరు ఎస్సీకాలనీలో నిర్మాణంలో ఉన్న భవనం

టీసీఎస్ ట్రైనీ మేనేజర్‌గా సెయింట్‌ఆన్స్ విద్యార్థి

● నియామక పత్రాన్ని అందించిన కళాశాల నిర్వాహకులు

చీరాల, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థి బాలచందర్ టీసీఎస్ కంపెనీలో ట్రైనీ మేనేజర్‌గా నియమితులయ్యారు. ఆదివారం కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంబంధిత పత్రాన్ని అందించారు. ఇటీవల కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో బాలచందర్ ఎంపికైనట్లు తెలిపారు. ఏడాదికి రూ.5.80 లక్షల వేతనం అందుకుంటాడని వివరిం చారు. ప్రిన్సిపల్ డా.జగదీష్‌తో కలిసి ప్రత్యేకంగా అభినందించారు.



నియామకపత్రం అందుకుంటున్న విద్యార్థి

ఉపాధ్యాయుడు రామకృష్ణకు ఘనంగా వీడ్కోలు సభ

సంతమాగులూరు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బడిబయట ఉన్న విద్యార్థులందరిని బడిలో చేర్పడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఉపాధ్యాయులు రామకృష్ణ తెలిపారు. ఆదివారం సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల (వడ్డెర కాలనీ) నుంచి బదిలీ అయిన నేపథ్యంలో రామకృష్ణకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రహణం సందర్భంగా ఆలయాల మూత

పర్చూరు, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చంద్రగ్రహణం నేపథ్యంలో పర్చూరు, కారంచేడు మండలాల పరిధిలో ఆదివారం పలు ఆలయాలను మూసివేశారు. పర్చూరు మండలంలోని చెరుకూరు శ్రీ త్రివిక్రమ, అగస్తేశ్వరస్వామి వార్ల దేవాలయాలు, ఉప్పుటూరు వేంకటేశ్వరస్వామి, అమరేశ్వరస్వామి ఆలయం, పర్చూరులోని వేణుగోపాల స్వామి, భీమేశ్వరస్వామి ఆలయాలను మూసివేసినట్లు దేవాదాయశాఖ అధికారి దామా నాగేశ్వరావు తెలిపారు. కారంచేడులోని మాదవస్వామి, మల్లేశ్వరస్వామివార్ల ఆలయాలను మూసివేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం ఆలయాలను, సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తామన్నారు.

ఆంజనేయస్వామి గుడి మూసివేత

ఇంకొల్లు : పావులూరు పొలిమేర వీరాంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం మూసివేశారు. సాయంత్రం 4 గంటల నుంచి సోమవారం ఉదయం 7 గంటల వరకు మూసివేయనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆళహరి విష్ణురామచైతన్య తెలిపారు.

దేవాలయాలు మూత

మార్టూరు : మండలంలోని అన్ని దేవాలయాలను మూసివేశారు. మార్టూరులో పడమర బజారున పాండురంగస్వామి దేవస్థానం, ఘట్టేశ్వరస్వామి దేవస్థానం, తూర్పుబజారున రామాలయం. చెన్న కేశవస్వామి దేవాలయం, బొల్లాపల్లి కొండపై లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, తదితర అన్నిదేవాలయాలను మూసివేశారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా హనుమంతరావు



హనుమంతురావు

బల్లికురవ, సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి): బల్లికురవ మండల టీడీపీ అధ్యక్షుడిగా నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన దూళిపాళ్ల హనుమంతురావు ఎన్నికయ్యారు. ఆ మేరకు ఆదివారం చిలకలూరిపేటలోని మంత్రి నివాసం వద్ద టీడీపీ నేతలతో సమావేశంలో ఆయనకు నాయకులు మద్దతు తెలిపారు. ముందుగా మండల కమిటీని ఎన్నుకొనేందుకు పార్టీ నేతల నుంచి అభిప్రాయాలను మంత్రి కార్యాలయం సేకరించింది. ఇప్పటి వరకు సూరేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ నేత కొండేటి ఇజ్రాయల్ ఆ పార్టీ మండల అధ్యక్షుడిగా ఉన్నారు. పార్టీ ఆదేశాల మేరకు నూతన కమిటీ ఎంపిక చేయాల్సి రావడంతో అన్ని గ్రామాల నేతలతో మంత్రి కార్యాలయ వర్గ ప్రతినిధులు మాట్లాడారు అధ్యక్షుడిగా ఉండేందుకు ఎవరైన ఆసక్తిగా ఉన్నారా..? కోరగా నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన యువనేత దూళిపాళ్ల హనుమంతురావు ముందుకు వచ్చాడు. దీంతో ఆయనకు పలు గ్రామాలకు చెందిన నేతలు కూడా అంగీకారం తెలిపారు. ఆయన నియామకం పూర్తికాగా, త్వరలో మండల కార్యవర్గం నియమితం కావాల్సి ఉంది.

కేన్సర్ బాధితుడికి ఎల్‌వోసీ మంజూరు

పంగులూరు, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): పంగులూరు గ్రామానికి చెందిన పారుమంచి ఖాశీంకు ముందస్తు వైద్య చికిత్సకోసం 2లక్షల ఎల్‌వోసీ మంజూరైంది. పారుమంచి ఖాశీం గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. విషయాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ చికిత్స నిమిత్తం రూ.2లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఆదివారం బాధితుడు ఖాశీంకు రావూరి రమేష్ అందచేశారు.



బాధితుడికి ఎల్‌వోసీని అందజేస్తున్న రావూరి రమేష్

ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న పర్చూరు ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు

ఇంకొల్లు, సెప్టెంబరు 7,(ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతంలో పేదలకు ఉచిత వైద్యసేవలందించడం అభినందనీయమని పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో గుంటూరు వికాస్ వైద్యశాల వారు ఇంకొల్లు పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని గుంజి వెంకట్రావు,మండపార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేదలకు తమ వంతు బాధ్యతగా ప్రవేటు హాస్పిటల్స్ వారు ఉచిత వైద్యసేవలందించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డా.నాగరాజు, డా.సురేంద్ర, డా.శివరంజిత్ డా.శివరామకృష్ణ, డా.పవన్ పాల్గొన్నారు. ఆర్థోపెడిక్, కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజి విభాగాలలో సేవలందించారు. రోగులకు ఉచితంగా బీపీ, జీఆర్‌బీఎస్, ఎకో పరీక్షలు నిర్వహించి వైద్యసేవలందించారు. కార్యక్రమంలో ఇంకొల్లు పీఏసీఎస్ చైర్మన్ కరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి పాలేరు రామకృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మార్క్, బోడెంపూడి సుబ్బారావు, బోడావుల శివయ్య, చిలుకూరి శ్రీను, పంచాయితీ కార్యదర్శి అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విషజ్వరాల పట్ల జాగ్రతలు తీసుకోవాలి



అవగాహన కలిగిస్తున్న వైద్యులు శరత్‌చంద్ర

ఇంకొల్లు,సెప్టెంబరు 7,(ఆంధ్రజ్యోతి) : విషజ్వరాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ శరత్‌చంద్ర అన్నారు. ఇంకొల్లు రోటరీగంగ భవనంలో రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు, చంద్రహాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఇంకొల్లు మండల ప్రాథమిక వైద్యుల సంఘం సహకారంతో విషజ్వరాల నివారణ, నరాల సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇంకొల్లు మండల ప్రాథమిక వైద్యుల సంఘం అధ్యక్షులు షేక్ ఇంతియాజ్, షేక్ ఉమ్రాన్, నాగండ్ల శ్రీనివాసరావు, షేక్ రఫీ, రోటరీక్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బలగం కోటేశ్వరరావు, అలవల రామువరెడ్డి, ట్రెజరర్ గోరంట్ల నాగేశ్వరరావు రోటరీక్లబ్ సభ్యులు, మండలంలోని ఆర్ఎంపీలు, పీఎంపీలు పాల్గొన్నారు.


పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌ను కలిసిన నాయకులు



సీతారామయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఇంకొల్లు నాయకులు

ఇంకొల్లు,సెప్టెంబరు 7,(ఆంధ్రజ్యోతి) : ప్రకాశం జిల్లా పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యను ఆదివారం ఇంకొల్లు మండల నాయకులు మరాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో డీఏపీ, యురియా ఎరువుల కొరత లేకుండా అందుబాటులో ఉంచామన్నారు. సీతారామయ్యను కలిసిన వారిలో పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు, రాష్ట్ర వాణిజ్య విభాగం వైస్ ప్రెసిడెంట్ పాలేరు రామకృష్ణ, ఇంకొల్లు సొసైటీ చైర్మన్ కరి శ్రీనివాసరావు, కొణికి, పావులూరు సొసైటీ చైర్మన్లు బోడెంపూడి సుబ్బారావు, నారిశెట్టి రాంబాబు తదితరులు ఉన్నారు.

వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఆంజనేయులు



ఏకగ్రీవంగా ఎన్నికైన వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ పాలక మండలి

కారంచేడు (పర్చూరు), సెప్టెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : కారంచేడు గ్రామంలో వేంచేసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ పాలక మండలి కమిటీ ఎన్నికల ఆదివారం ఏకగ్రీవం అయ్యింది. దీంతో గతంలో నియమితులైన ఆమరా ఆంజనేయులు అధ్యక్షునిగా ఏకగ్రీవం అయ్యారు. ఈయనతో పాటు ఉపాధ్యక్షునిగా యేల్చూరి శ్రీనివాసరావు, కార్యదర్శిగా ముప్పల కాశీ విశ్వనాథం, సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కొత్త పాలక మండలికి శుభాకంక్షలు తెలిపింది.